


మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 180 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | ఆదివారం 22 జూన్ 2025 | వెల : 2-00







## విశాఖలో యోగా..

# ప్రపంచ రికార్డు

- విశాఖ వేదికగా గిన్నిస్ రికార్డు
- యోగాతో వ్యక్తిగత క్రమశిక్షణః ప్రధాని నరేంద్రమోదీ
- యోగాంధ్ర ఒక చరిత్ర : సీఎం చంద్రబాబు
- యోగా దినోత్సవం భారతావనికి దక్కిన గౌరవంః డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

స్వర్ణసాగరం విశాఖపట్నం

విశాఖలో శనివారం నిర్వహించిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ప్రపంచ రికార్డును సాధించినట్లు ప్రధానమంత్రి నరేంద్రమోదీ వెల్లడించారు. విశాఖలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో పాటు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరై యోగసనాలు చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. యోగాతో వ్యక్తిగత క్రమశిక్షణ అలవడుతుంది. యోగా ప్రపంచ దేశాలను కలిపింది. యోగా దినోత్సవ ప్రతిపాదనకు 175 దేశాలు మద్దతిచ్చాయి. 175 దేశాల్లో యోగా చేయడం సాధారణ విషయం కాదు. యోగా అనేది మానవతను పెంచే సామూహిక ప్రక్రియ. గత పదేళ్లలో కోట్ల మంది - మిగతా3లో



## రాష్ట్రానికి ఒక కొత్త దిశ

- విశాఖను ఐటీ హబ్‌గా మలిచే దిశగా లోకేష్..
- ఐదు లక్షల ఉద్యోగాల హామీ
- మా ప్రభుత్వం ప్రజల అభ్యున్నతికి కట్టుబడి ఉంది
- అందరితో కలిసి పనిచేసి, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే మా లక్ష్యం

# చరిత్ర సృష్టించాం

- యోగాను ఒలింపిక్స్‌లో చేర్చాలి..
- ఇందుకు ప్రధాని చొరవ తీసుకోవాలి
- విశాఖలో 3,03,654 మంది యోగా.. 23 రికార్డులు
- ఏపీలో 2.17కోట్ల మంది పాల్గొన్నారు
- రోజూ గంట యోగాతో పూర్తి ఆరోగ్యం
- ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి



స్వర్ణసాగరం విశాఖపట్నం

అంతర్జాతీయ యోగా దినోత్సవం విశాఖవేదికగా సూపర్‌హిట్ అయిందని, ప్రజల సహకారంతో చరిత్ర సృష్టించామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. యోగాను కామన్‌వెల్త్, ఏషియన్ గేమ్స్‌తో పాటు ఒలింపిక్స్‌లో చేర్చేలా ప్రధాని మోదీ చొరవ తీసుకోవాలని ఆయన కోరారు. ప్రధాని నరేంద్రమోదీ పదేళ్ల కృషి ఫలించిందని, ఏపీలో ఒక్కరోజే 12 లక్షలచోట్ల 2.17 కోట్లమంది యోగాలో భాగస్వామ్యులయ్యారన్నారు. యోగా కొందరిది కాదు.. అందరిదనే భావనను ప్రధాని మోదీ తీసుకొచ్చారని కొనియాడారు. అందువల్లే ఉదయం ఆరు గంటలకే రావాలని పిలుపునిస్తే.. తెల్లవారుజామునే చేరిపోయారని, ప్రకృతి కూడా సహకరించిందన్నారు. మొత్తం 3,03,654 మంది విశాఖలో పాల్గొన్నట్టు క్యూఆర్ కోడ్ స్కాన్ ద్వారా తేలిందని, ఇది గిన్నిస్ రికార్డు అని అన్నారు. 22,122 మంది గిరిజన విద్యార్థులు 108 నిమిషాలపాటు సూర్య నమస్కారాలు చేయడంతో రెండో రికార్డ్ సొంతమైందన్నారు. దీనికి అదనంగా మరో 21 రికార్డులు సాధించి చరిత్ర సృష్టించామని తెలిపారు.విశాఖ బీచ్ రోడ్డులో శనివారం ఉదయం జరిగిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమం లోనూ, కలెక్టరేట్‌లో విలేకరుల సమావేశంలోనూ ఆయన మాట్లాడారు. - మిగతా3లో



## పాక్ గొంతు ఎండాల్సిందే

- పాక్‌కు వెళ్లాల్సిన నీళ్లను రాజస్థాన్‌కు మళ్లిస్తాం
- "అంతర్జాతీయ ఒప్పందాలను ఏకపక్షంగా రద్దు చేయలేం
- కానీ, సింధూ నదీ జలాల ఒప్పందాన్ని నిలిపివేసే హక్కు భారత్‌కు ఉంది. అదే చేశాం.
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా



## ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదు

- భారత్‌లో ఏ ఉగ్రదాడి జరిగినా పాక్ మూల్యం చెల్లించుకోక తప్పదు
- ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఏ చర్య తీసుకోవడానికైనా మేము పూర్తిగా సిద్ధంగా ఉన్నాం'
- అన్ని సమస్యలపై భారత్‌తో చర్చకు సిద్ధమే
- కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

## చంద్రబాబు ముఖంలో అదే క్రూరత్వం, కుటిలత్వం

- చంద్రబాబు పని అయిపోయింది
- ప్రజా సమస్యలపై ఢిల్లీకి వెళ్లే ఓపిక కూడా ఆయనకు లేకుండా పోయింది
- కూటమి పాలనలో రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారు
- మామిడి రైలు సమస్యలు ప్రభుత్వానికి పట్టడం లేదు.
- వైఎస్సార్‌సీపీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి



స్వర్ణసాగరం గుంటూరు

ముఖ్యమంత్రిగా చంద్రబాబు పని అయిపోయిందని.. ప్రజా సమస్యలపై ఢిల్లీకి వెళ్లే ఓపిక కూడా ఆయనకు లేకుండా పోయిందని వైఎస్సార్‌సీపీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. యోగా డే పేరుతో చంద్రబాబు నాటకాలు ఆడుతున్నారంటూ.. శనివారం మధ్యాహ్నం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో సజ్జల మీడియాతో మాట్లాడారు. కూటమి పాలనలో రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. మామిడి రైలు సమస్యలు ప్రభుత్వానికి పట్టడం లేదు. చంద్రబాబు - మిగతా3లో



## ఇజ్రాయెల్, ఇరాన్ సంఘర్షణపై కేంద్రం మౌనం తగదు

- కేంద్ర ప్రభుత్వ మౌనం దౌత్య వైఫల్యంలా కన్పిస్తోంది
- భారత దేశ నైతిక, వ్యూహాత్మక సంప్రదాయం నుంచి దూరంగా జరిగినట్లుగా కనిపిస్తోంది
- ఇజ్రాయెల్ కొనసాగిస్తున్న దాడుల వల్ల ప్రాంతీయంగా, ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ఉద్రిక్తతలు చెలరేగుతున్నాయి
- కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ

## విశాఖ వేదికగా యోగాంధ్ర వరల్డ్ రికార్డ్

- ప్రపంచం మొత్తం ఒక్కసారిగా ఏపీ వైపు తిరిగి చూసింధి
- యోగాంధ్రను విజయవంతం చేయడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఎనలేని కృషి చేశారు
- రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్, స్టాంప్స్ మంత్రి అనగాని సత్యప్రసాద్

స్వర్ణసాగరం విశాఖపట్నం

విశాఖ వేదికగా శనివారం నిర్వహించిన యోగాంధ్ర అరుదైన రికార్డ్‌ని సొంతం చేసుకుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్, స్టాంప్స్ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. యోగాంధ్రను విజయవంతం చేసిన ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రపంచం మొత్తం ఒక్కసారిగా ఏపీ వైపు తిరిగి చూసిందని అన్నారు. యోగాంధ్రను - మిగతా3లో






## ఇలా చేయడం ఓటర్ల గోప్యతకు భంగం కలిగించడమే

- రాహుల్ గాంధీ డిమాండ్‌ను తిరస్కరించిన ఈసీ
- సీసీటీవీ ఫుటేజీ ఫుటేజ్ ద్వారా ఓటు వేసినవారిని, వేయని వారిని గుర్తించవచ్చు
- ఈ వీడియోలు కేవలం అంతర్గత పర్యవేక్షణ కోసం మాత్రమే

# విమానం నుంచి 'మేడే కాల్'.. తప్పిన పెను ప్రమాదం

ఇండిగో విమానం నుంచి 'మేడే కాల్'తో ఒక్కసారిగా కలకలం రేగింది. గువహటి నుంచి చెన్నైకి వెళుతున్న విమానంలో ఈ ఘటన చోటు చేసుకోగా.. పెను ప్రమాదమే తప్పడంతో ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. అయితే, ఈ ఘటన మూడు రోజుల క్రితమే జరగ్గా.. తాజాగా వెలుగులోకి వచ్చింది. గువహటి నుంచి చెన్నైకి ప్రయాణికులతో గురువారం సాయంత్రం 4:40 గంటలకు బయలుదేరిన ఇండిగో విమానం.. టేకాఫ్ అయిన కొద్దిసేపటికే అందులో ఇంధనం చాలా తక్కువగా ఉందని పైలట్ గమనించారు. దీంతో? వెంటనే అప్రమత్తమైన పైలట్ ఏటీసీ(ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్)కి 'మేడే' సందేశం పంపారు. దీంతో బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయంలో అత్యవసర ల్యాండింగ్ చేశారు. వైద్య, అగ్నిమాపక సేవలతో సహా అత్యవసర సేవల బృందాలను మోహరించారు. రాత్రి 8:20 గంటలకు విమానం సురక్షితంగా ల్యాండ్ అయింది. 168 మంది ప్రయాణికులు విమానంలో ఉండగా.. తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఈ ఘటనపై అధికారులు దర్యాప్తు చేపట్టారు.

**మేడే కాల్ అంటే..**

ఎవరైనా పైలట్ నుంచి ఏటీసీకి మేడే కాల్ వచ్చిందంటే ఆ విమానం కూలిపోయే ప్రమాదంలో ఉందని అర్థం. వెంటనే ఏటీసీ అధికారులు అత్యవసరం కాని సేవలన్నింటినీ నిలిపేసి




ఆ విమానాన్ని కాపాడేందుకు ప్రయత్నం మొదలు పెడతారు. సహాయం కోసం మేడే కాల్ ఇచ్చిన పైలట్ తన విమానం ఏ ప్రాంతంలో ఉంది? ఎంత ఎత్తులో ఉంది? ఎలాంటి ప్రమాదంలో ఉంది? విమానంలో ఎంతమంది ప్రయాణిస్తున్నారు అనే విషయాలు కూడా అందించాల్సి ఉంటుంది. దాన్ని బట్టి సహాయ చర్యలు ఎలా చేపట్టాలన్నది ఏటీసీ అధికారులు నిర్ణయిస్తారు. ఈ మేడే సిగ్నల్‌ను సాధారణంగా 121.5 మెగాహెడ్జ్, 243 మెగాహెడ్జ్‌లో పంపుతుంటారు. ఈ ఫ్రీక్వెన్సీలను ఏటీసీ అధికారులు అనుక్షణం పరిశీలిస్తుంటారు.

**ఎప్పటి నుంచి వాడుతున్నారో తెలుసా..?**

విమాన ప్రమాదాలు జరిగిన ప్రతిసారి ఒక పదం ప్రధానంగా వినిపిస్తుంది. అదే 'మేడే'. ఏదైనా పౌర విమానంలో అత్యవసర పరిస్థితి ఏర్పడినప్పుడు ఎయిర్‌పోర్టులోని ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ) కేంద్రానికి సహాయం కోసం ఆ విమానం పైలట్ పంపే అభ్యర్థనే ఈ 'మేడే'. పైలట్ మేడే.. మేడే.. మేడే అని మూడుసార్లు పలికి సిగ్నల్ పంపాడంటే విమానం అత్యంత ప్రమాదంలో ఉందని అర్థం. ఈ పదానికి అర్థమేంటి?

సివిల్ ఏవియేషన్ రంగంలో మేడే అనే పదాన్ని మొదట 1920లో వాడారు. లండన్‌లోని క్రోయ్‌డన్ విమానాశ్రయంలో రేడియో ఆఫీసర్‌గా పనిచేసిన ఫ్రెడరిక్ స్టాన్లీ మాక్‌ఫోర్డ్ ఈ పదాన్ని మొదట ఉపయోగించినట్లు రికార్డుల్లో ఉంది. ఇది ఫ్రెంచ్ పదమైన మైడెర్‌కు సమానార్థకం. ఫ్రెంచ్‌లో మైడెర్ అంటే సహాయం చేయండి (హెల్ప్ మీ) అని అర్థం. 1923 నుంచి అంతర్జాతీయ రేడియో కమ్యూనికేషన్ వాడే పైలట్లు, సముద్రయానం చేసే మెరైన్ సిబ్బంది ఈ మేడే పదాన్ని వాడటం మొదలుపెట్టారు. అధికారికంగా మాత్రం సివిల్ ఏవియేషన్ రంగం 1927 నుంచి ఈ పదాన్ని స్వీకరించింది. అత్యవసర సమయాల్లో మేడేతోపాటు ఎస్ఓఎస్ పదాన్ని కూడా వాడుతుంటారు. కానీ, మేడే పదమే బాగా ప్రాచుర్యంలో ఉంది.

# పాక్ గొంతు ఎండాల్సిందే

**ఇంటర్నెట్ డెస్క్:** సింధూ నదీ జలాల ఒప్పందాన్ని పునరుద్ధరించే ప్రసక్తే లేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పునరుద్ఘాటించారు. ఈ ఒప్పందం నిబంధనలను పాకిస్థాన్ ఉల్లంఘించిందని ఆయన మండిపడ్డారు. ఇన్నాళ్లు దాయాది అన్యాయంగా నీళ్లు అందుకుందని, ఇకపై నీటి కొరతతో అల్లాడిపోవాల్సిందేనని దుయ్యబట్టారు. ఓ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అమిత్ షా ఈ ఒప్పందం నిలిపివేత గురించి ప్రస్తావించారు. "అంతర్జాతీయ ఒప్పందాలను ఏకపక్షంగా రద్దు చేయలేం. కానీ, సింధూ నదీ జలాల ఒప్పందాన్ని నిలిపివేసే హక్కు భారత్‌కు ఉంది. అదే చేశాం. ఈ ఒప్పందం పీఠికలో రెండు దేశాలు శాంతి, పురోగతి సాధించాలనే విషయాన్ని పొందుపరిచారు. కానీ, ఒకసారి దీన్ని ఉల్లంఘిస్తే రక్షించడానికి ఇంకేమీ ఉండదు" అని కేంద్ర మంత్రి గుర్తు చేశారు. "భారత్‌కు హక్కుగా లభించిన నీటిని సమర్థంగా వినియోగిస్తాం. కెనాల్‌ను నిర్మించి పాకిస్థాన్‌కు వెళ్లే నీటిని రాజస్థాన్‌కు మళ్లిస్తాం. ఇన్నాళ్లు పాక్ అన్యాయంగా నీటిని అందుకుంది. ఇకపై ఆ దేశం గొంతు ఎండాల్సిందే" అని అమిత్ షా దుయ్యబట్టారు.



1960ల్లో భారత్, పాక్ మధ్య సింధూ నదీ జలాల ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. అయితే, పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి నేపథ్యంలో దీని అమలును భారత్ నిలిపివేసింది. ఇది దాయాదికి కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. ఈ ఒప్పందం నిలిపివేత పాకిస్థాన్‌ను ఎండబెట్టే అవకాశాలున్నాయి. ఆ దేశంలో నీటి సరఫరా అత్యధికంగా సింధూ జలాలపైనే ఆధారపడింది. అక్కడ వ్యవసాయానికి వాడే నీటిలో 80శాతం ఈ ఒప్పందం కింద లభించేదే. పాకిస్థాన్ జీడీపీలో 25శాతం ఈ నదుల నుంచే లభిస్తోందంటే.. భారత నిర్ణయం ఆ దేశాన్ని భవిష్యత్తులో ఎలా ప్రభావితం చేయనుందో అర్థం చేసుకోవచ్చు..!

**మహిళా రిజర్వేషన్లతోనే 2029 ఎన్నికలు..**

ఈసందర్భంగా నియోజకవర్గాల పునర్విభజన, చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు తదితర అంశాలపై అమిత్ షా స్పందించారు. "నియోజకవర్గాల పునర్విభజనపై ఫిర్యాదు చేసేందుకు ఎవరి వద్దా ఎలాంటి కారణాలు లేవు. అన్ని అంశాలను సమతుల్యంగా పరిగణనలోకి తీసుకునే దాన్ని చేపట్టబోతున్నాం. ఎవరూ అసంతృప్తికి గురికారు. 2026లో తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు ఉన్నందునే డీఎంకే.. ఈ అంశాన్ని వ్యతిరేకిస్తోంది" అని హోంమంత్రి అన్నారు. ఇక, 2029లో జరిగే లోక్‌సభ ఎన్నికలు మహిళా రిజర్వేషన్లతోనే నిర్వహిస్తామని తెలిపారు. లోక్‌సభ, రాష్ట్రాల శాసన సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే.

# ఇజ్రాయెల్, ఇరాన్ సంఘర్షణపై కేంద్రం మౌనం తగదు

**దిల్లీ:** ఇజ్రాయెల్-ఇరాన్‌ల మధ్య కొనసాగుతున్న యుద్ధంపై భారత్ మౌనం వహించడాన్ని కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ తప్పుబట్టారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వ మౌనం దౌత్య వైఫల్యంలా కన్పిస్తోందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి భారత దేశ నైతిక, వ్యూహాత్మక సంప్రదాయం నుంచి దూరంగా జరిగినట్లుగా కనిపిస్తోందని అన్నారు. టెహ్రాన్‌పై, టెల్ అవీవ్ చేస్తున్న దాడులు చట్టవిరుద్ధమైనవిగా.. సార్వభౌమాధికార ఉల్లంఘనగా అభివర్ణించారు. ఇజ్రాయెల్ కొనసాగిస్తున్న దాడుల వల్ల ప్రాంతీయంగా, ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ఉద్రిక్తతలు చెలరేగుతున్నాయని సోనియా పేర్కొన్నారు. ఈ ఘర్షణలు అస్థిరతను మరింత తీవ్రతరం చేయడం వల్ల మరిన్ని సంఘర్షణలకు బీజాలు వేస్తాయన్నారు. ఇరాన్, అమెరికాల మధ్య అణు చర్చలకు మార్గం సుగమం అవుతున్న సమయంలో టెల్ అవీవ్ ఒక్కసారిగా టెహ్రాన్‌లోని అణుస్థావరాలపై దాడులకు దిగడం సరైన చర్య కాదని సోనియా అభిప్రాయం వ్యక్తంచేశారు. మరోవైపు ఇజ్రాయెల్ చేస్తున్న మారణహోమంలో గాజాలో 55,000 మందికి పైగా పాలస్తీనియన్లు ప్రాణాలు



కోల్పోయారన్నారు. ప్రస్తుతం గాజా కరవు అంచున ఉండడంతో అక్కడ మిగిలిఉన్న ప్రజలు తీవ్ర కష్టాలు అనుభవిస్తున్నారని పేర్కొన్నారు. గాజాలో జరిగిన విధ్వంసం మళ్లీ ఇరాన్‌లో పునరావృతం అవకుండా మరింత ఆలస్యం అవ్వకముందే భారత్ కల్పించుకోవాలని అన్నారు. ఆ నీళ్లను మళ్లిస్తాం.. పాక్ గొంతు ఎండాల్సిందే: అమిత్ షా

భారత్‌కు ఇరాన్-ఇజ్రాయెల్‌లతో దీర్ఘకాలిక దౌత్య సంబంధాలు ఉన్నాయని సోనియా అన్నారు. ఇటీవల కాలంలో న్యూఢిల్లీ, టెల్‌అవీవ్ మధ్య రక్షణ, వాణిజ్యం, నిఘా సహకారాన్ని విస్తరించినప్పటికీ.. టెహ్రాన్‌తో లోతైన చారిత్రక, నాగరిక, వ్యూహాత్మక సంబంధాలను కూడా కొనసాగిస్తోందని ఆమె పేర్కొన్నారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను తగ్గించడానికి, యుద్ధ నివారణ విషయంలో ఇరుదేశాలు చర్చలు జరపడానికి భారత్ తనవంతు చర్యలు తీసుకోవాలని సోనియా కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దిల్లీలోని ఇరాన్ రాయబార కార్యాలయంలో శుక్రవారం ఇరాన్ దౌత్యవేత్త మొహమ్మద్ జావాద్ హొస్సేనీ మాట్లాడుతూ..తమపై ఇజ్రాయెల్ చేపడుతున్న దురాక్రమణను బహిరంగంగా ఖండించాలని భారత్ సహా ప్రపంచ దేశాలను కోరారు. ఇజ్రాయెల్ అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘిస్తూ.. తమ దేశంలోని కీలక ప్రాంతాలను ధ్వంసం చేస్తోందని అన్నారు. ఈ నేపథ్యంలో సోనియా వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# ఇలా చేయడం ఓటర్ల గోప్యతకు భంగం కలిగించడమే

**న్యూఢిల్లీ:** మహారాష్ట్ర ఎన్నికల సందర్భంగా పోలింగ్ బూత్‌లలోని ఫుటేజ్ విడుదల చేయాలన్న డిమాండ్‌ను కేంద్ర ఎన్నికల సంఘం తిరస్కరించింది. ఓటర్ల గోప్యతా హక్కును పరిగణనలోకి తీసుకోవడంతో పాటు చట్టపరమైన ఆటంకాల కారణంగా వాటిని బహిరంగపర్చలేమని తేల్చి చెప్పింది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ సీసీ ఫుటేజీలు బహిరంగపర్చాలని ప్రతిపక్షాల డిమాండ్లు చేస్తున్న సంగతి తెలిసిందే. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పదే పదే డిమాండ్ చేస్తూ వస్తున్నారు. అయితే ఇలా చేయడం ఓటర్ల గోప్యతకు భంగం కలిగించడమే అవుతుందని ఎన్నికల సంఘం వర్గాలు తెలిపాయి.

**ఈసీ వర్గాలు ఏం చెప్పాయంటే..**

ఓటర్ల గోప్యత: సీసీటీవీ ఫుటేజీ ఫుటేజ్ ద్వారా ఓటు వేసినవారిని, వేయని వారిని గుర్తించవచ్చు. తద్వారా వాళ్లపై వివక్ష లేదంటే బెదిరింపులకు పాల్పవచ్చు.

చట్టపరమైన పరిమితులు: ఈ ఫుటేజ్‌ను బయట పెట్టడం ద్వారా.. ప్రజాప్రతినిధుల చట్టం ఉల్లంఘన అవుతుంది. పైగా ఓటు వేయడం.. ఓటు వేయకపోవడం వ్యక్తిగత హక్కు అని సుప్రీంకోర్టు తీర్పులు ఇచ్చింది.

అంతర్గత వినియోగం మాత్రమే: ఈ వీడియోలు కేవలం అంతర్గత పర్యవేక్షణ కోసం మాత్రమే. ఒకవేళ కోర్టు ఆదేశిస్తే మాత్రమే వాటిని పంచుతాం.

ఫుటేజ్ తొలగింపు: ఎన్నికల ఫలితాలపై 45 రోజుల్లోగా కోర్టులో పిటిషన్ దాఖలు కాకపోతే, ఆ తర్వాత వీడియో ఫుటేజ్‌ను తొలగించడం సాధారణ ప్రక్రియనే అని ఈసీ తెలిపింది




కిందటి ఏడాది మహారాష్ట్రలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని మయూతీ కూటమి ఘన విజయం సాధించింది. అయితే.. ఆ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని విపక్షాలు ఆరోపిస్తూ వస్తున్నాయి. అయితే ఆ ఆరోపణల్లో వాస్తవం లేదని ఈసీ పదే పదే చెబుతూ వస్తోంది.

కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఈ మధ్యే 2024 లోక్‌సభ ఎన్నికలు, మహారాష్ట్ర సహా అన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల కోసం కన్సాలిడేటెడ్, డిజిటల్ ఓటర్ రోల్స్‌ను ప్రచురించాలంటూ ఎన్నికల సంఘాన్ని కోరారు. అలాగే, మహారాష్ట్రలో ఎన్నికల రోజు సాయంత్రం 5 గంటల తర్వాత పోలింగ్ బూత్‌లలో రికార్డ్ అయిన అన్ని %జజుఎ% ఫుటేజ్‌లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అయితే ఈసీ తాజాగా చేసిన ప్రకటనపై రాహుల్ గాంధీ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇది ఎన్నికల ఫిక్సింగ్ అని.. ప్రజాస్వామ్యానికి ఇదొక విషమని పేర్కొంటూ ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు.

## ఆపరేషన్ సింధు.. భారత్‌కు 290 మంది భారతీయులు.. స్వాగతం పలికిన విదేశాంగ శాఖ..!



ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. ఈ క్రమంలో ఇరాన్‌లో ఉన్న భారతీయులను సురక్షితంగా దేశానికి తిరిగి తీసుకువచ్చేందుకు చర్యలు చేపట్టింది. ఆపరేషన్ సింధు చేపట్టి భారతీయులను ఇరాన్ నుంచి తరలిస్తున్నది. ఇప్పటి వరకు 517 మంది భారత పౌరులను సురక్షితంగా తరలించినట్లు విదేశాంగ మంత్రిత్వశాఖ తెలిపింది. ఇందులో విద్యార్థులతో పాటు ఇతర పౌరులు ఉన్నారని పేర్కొంది. శుక్రవారం రాత్రి 11.30 గంటలకు ఇరాన్ నుంచి 290 మంది భారతీయులతో కూడిన విమానం ఢిల్లీకి చేరిందని విదేశాంగశాఖ ప్రతినిధి రణదీర్ జైస్వాల్ సోషల్ మీడియా వేదికగా తెలిపింది. ఇందులో పెద్ద సంఖ్యలో విద్యార్థులతో పాటు ఆధ్యాత్మిక యాత్రకు వెళ్లిన వారు, మహిళలు ఉన్నారు. వారికి విదేశాంగ మంత్రిత్వశాఖ కార్యదర్శి (సీపీవీ-వోఐఏ) అరుణ్ ఛటర్జీ విమానాశ్రయంలో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన ఇరాన్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఆపరేషన్ సింధుకు సహకారం అందించారని.. ఈ కార్యక్రమంలో ఇకపై కొనసాగుతుందని పేర్కొన్నారు. శనివారం ఉదయం తుర్కమేనిస్తాన్ రాజధాని అష్గాబాత్ నుంచి మరొక విమానం ఢిల్లీకి చేరుకుంది. ఈ విమానంతో ఆపరేషన్ సింధు కింద భారతదేశానికి తిరిగి వచ్చిన మొత్తం పౌరుల సంఖ్య 517 కి చేరుకుంది. అవసరాన్ని బట్టి ఈ ఆపరేషన్ కొనసాగుతుందని.. ఇరాన్‌లో చిక్కుకుపోయిన ప్రతి పౌరుడికి సహాయం అందించనున్నట్లు విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. గురువారం మొదటి దశలో 110 మంది పౌరులతో కూడిన విమానం భారత్‌కు చేరిన విషయం తెలిసిందే. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు తీవ్రంగానే ఉన్నాయని.. ఈ క్రమంలో భారత ప్రభుత్వం సకాలంలో చర్యలు తీసుకుందని.. పౌరుల భద్రతకు పెద్దపీట వేసి భారతీయులను సురక్షితంగా తీసుకువచ్చేందుకు 'ఆపరేషన్ సింధు' మిషన్ చేపట్టినట్లు విదేశాంగ మంత్రిత్వశాఖ తెలిపింది. ఇరాన్ నుంచి పౌరులను తరలించడం సవాల్‌తో కూడుకున్న పని అని.. దీన్ని భారత ప్రభుత్వం సమర్థవంతంగా నిర్వహించిందని చెప్పింది.

## మహిళలకు పెన్షన్ పెంపు.. జూలై నుంచే అమలు

బీహార్‌లో మహిళలకు సామాజిక పెన్షన్‌ను పెంచారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆ రాష్ట్రంలోని ఎన్డీఏ కూటమి సర్కారు పెన్షన్‌ల పెంపు నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం రూ.400 గా ఉన్న పెన్షన్‌ను ఇప్పుడు రూ.1100 లకు పెంచారు. పెరిగిన పెన్షన్ జూలై నెల నుంచే అమలులోకి వస్తుందని ప్రభుత్వం ప్రకటించింది. ఈ విషయాన్ని బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ కూడా తన అధికారిక ఎక్స్ ఖాతాలో వెల్లడించారు. సామాజిక భద్రతా పెన్షన్ పథకం కింద వృద్ధ మహిళలు, వికలాంగ మహిళలు, వితంతు మహిళలకు నెలనెలా ఇచ్చే పెన్షన్‌ను రూ.400 నుంచి రూ.1100 కు పెంచుతున్నామని తెలియజేస్తున్నందుకు తనకు ఎంతో సంతోషంగా ఉందని నితీశ్‌కుమార్ పేర్కొన్నారు. అర్హులందరూ జూలై నుంచే పెరిగిన పెన్షన్ అందుకుంటారని సీఎం తెలిపారు. అర్హులందరి బ్యాంకు ఖాతాల్లో జూలై 10న పెన్షన్ డబ్బులు పడుతాయని తాను హామీ ఇస్తున్నానని పేర్కొన్నారు. ఈ పెన్షన్‌ల పెంపుతో రాష్ట్రంలోని 1,09,69,255 మంది లబ్ధిదారులకు మేలు జరుగనుందని సీఎం నితీశ్ కుమార్ వెల్లడించారు.

## ఘనంగా శింగారెడ్డి లక్ష్మీనరసారెడ్డి జన్మదిన వేడుకలు

### రామచంద్రపురం కాలనీలో అంబరాన్నంటిన సంబరాలు

### డీజే, కోలాటాలు, భారీ బాణాసంచాతో వెలుగులు



**కోవూరు, స్వర్ణ సాగరం జూన్ 21 :** కోవూరు మండలం, గంగవరం గ్రామానికి చెందిన పాటూరు నీటి సంఘాల ఉపాధ్యక్షులు మరియు జొన్నవాడ దేవస్థానం మాజీ ట్రస్ట్ బోర్డు మెంబర్ శ్రీ శింగారెడ్డి లక్ష్మీనరసారెడ్డి జన్మదిన వేడుకలు శనివారం అత్యంత వైభవంగా జరిగాయి. ఆయన అభిమానులు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. రామచంద్రపురం కాలనీలో రాత్రి తలారి ఏడుకొండలు, దామెర్ల రమేష్, షేక్ మస్తాన్,మానికల మురళి, అమర్నాథ్ తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, ఆయన అభిమానులు డీజే, కోలాటాలు వంటివి పెద్ద ఎత్తున ఏర్పాటు చేసి సందడి చేశారు. ఈ సందర్భంగా భారీ కేక్‌ను ఏర్పాటు చేసి, శింగారెడ్డి లక్ష్మీనరసారెడ్డిని ఆహ్వానించి కేక్ కట్ చేయించారు. అనంతరం ఆయన కేక్ కట్ చేసి, అక్కడున్న వారందరికీ ఆప్యాయంగా తినిపించారు.

## నాయుడుపేటలో ఘనంగా యోగాంధ్ర కార్యక్రమాలు



**నాయుడుపేట స్వర్ణసాగరం, జూన్ 21**

జూన్ 21న యోగాడే కార్యక్రమమును నాయుడుపేటలో ఘనంగా నిర్వహించారు. యోగ విద్య అనేది మన భారతదేశంలోనే పురుడు పోసుకోవడం విశేషం. ప్రస్తుతం పర్యావరణ కాలుష్యం, వాతావరణ కాలుష్యం కారణాల చేత రసాయన ఎరువులు వాడకంతో పంటలు పండించి ఆ పంటలను తినడం ద్వారా అనేకమైనటువంటి మందులకు నయం కానీ రోగాలు ప్రజలకు సంభవిస్తున్నాయి. ప్రస్తుత కాలంలో మానవుడు తన జీవన పోరాటంలో అనేకమైన మానసికమైన ఒత్తిడిలకు గురి కావడం జరుగుతూ ఉంది. ఏ ఒక్కరూ కూడా ప్రశాంతమైన మానసిక వాతావరణం కలిగి లేరు. ప్రతి ఒక్కరూ ఏదో ఒక మానసిక ఒత్తిడికి గురి కావడం జరుగుతూ ఉంది. ప్రతి ఒక్కరూ తమ తమ మానసిక రోగాలను నయం చేసుకోవాలంటే ఖచ్చితంగా యోగ విద్యను అభ్యసించ వలసిందేనని దాని యొక్క ప్రత్యేకతను గుర్తించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యోగ కార్యక్రమంలను నిర్వహిస్తున్నారు. ఈరోజు శనివారం యోగా డేని పురస్కరించుకొని మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమమును ప్రతి గ్రామంలోనూ ప్రతి పట్టణంలోనూ ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లోను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరిగింది. సూళ్లూరుపేట నియోజకవర్గంలోని నాయుడుపేట పట్టణంలో మున్సిపాలిటీ పరిధిలో మునిసిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్ల ఆధ్వర్యంలో శనివారం ఉదయం 1వ వార్డు నుంచి 25 వ వార్డు వరకు దాదాపుగా 117 యోగ శిబిరాలను ఏర్పాటు చేసి ప్రభుత్వ శాఖలకు సంబంధించిన అధికారులు అందరూ, విద్యార్థులందరూ పాల్గొని యోగాసనాలు వేసి యోగాంధ్ర కార్యక్రమమును జయప్రదం చేశారు

# విశాఖలో యోగా.. ప్రపంచ రికార్డు

-మొదటిపేజీ తరువాయి

జీవితాల్లో యోగా వెలుగులు నింపింది. ప్రకృతి సౌందర్యానికి, ప్రగతికి చిరునామా విశాఖపట్నం. నెలన్నర రోజుల్లో యోగాంధ్రను విజయవంతం చేయడంలో మంత్రి లోకేశ్ పాత్ర కీలకమైందని.. కొత్త కార్యక్రమాల రూపకల్పనలో ఆయన చొరవ ప్రశంసనీయమని ఈ సందర్భంగా మోదీ కొనియాడారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ..ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమం విజయవంతమైంది. యోగాంధ్ర ద్వారా చరిత్ర సృష్టించాం. యోగాంధ్రలో పాల్గొనేందుకు దాదాపు 3.3 లక్షల మంది వచ్చారు. తొలిసారి రెండు గిన్నిస్ రికార్డులు సృష్టించాం. రాష్ట్రవ్యాప్తంగా యోగాంధ్ర కోసం 2.45 కోట్ల మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. 25 లక్షల మందికి సర్టిఫికెట్లు ఇవ్వాలని అనుకుంటే.. ఇప్పుడు 1.80 కోట్ల మందికి సరిఫికెట్లు ఇవ్వాల్సి వస్తోంది. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. ప్రపంచ యోగా దినోత్సవం భారతావనికి దక్కిన గౌరవం. యోగా విశిష్టతను రుగ్వేదం చెబితే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విశ్వవ్యాప్తం చేశారు. రుగ్వేదం యోగా విశిష్టతను, గొప్పదనాన్ని చెబితే దానిని ప్రధాని నరేంద్ర మోదీ విశ్వవ్యాప్తం చేశారన్నారు యోగాను తమ దైనందిన జీవితంలో భాగం చేసు కోవాలని, విశ్వ నరుడు నరేంద్ర మోదీ పిలుపు మేరకు యోగా దినోత్సవాన్ని "యోగా ఒకే భూమి ఒకే ఆరోగ్యం అనే థీమ్ ను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. సనాతన ధర్మం తాలూకు విశిష్టతను యోగా ద్వారా ఖండాంతరాలకు చేర్చిన ఘనత నరేంద్ర మోదీదే. యోగా సాధకులు ఎంతటి దఢ చిత్తాన్ని కలిగి ఉంటారో ఒత్తిడి జయించి సంకల్ప సాధకులుగా ఎలా నిలబడ తారో అన్నదానికి మోదీ నిలువెత్తు ఉదాహరణ యోగా డే విషయమై మోదీ ప్రతిపాదన కు 177 దేశాలు ఆమోదం తెలిపాయి.



### విశాఖ వేదికగా గిన్నిస్ రికార్డు

విశాఖ వేదికగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమం గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించింది. ఈ విశిష్ట కార్యక్రమంలో దేశ ప్రధాని నరేంద్ర మోదీతోపాటు గౌరవ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ఈ కార్య క్రమానికి లక్షలాది మంది ప్రజలతో పాటు ప్రభుత్వ ఉద్యోగులు,పాఠశాల విద్యార్థులు, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, క్రీడాకారులు, యోగా సంఘాలు, నౌకాదళం, కోస్ట్ గార్డు సభ్యులు,పారిశ్రామిక వేత్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. వీరంతా విశాఖ ఆర్కే బీచ్ నుంచి భోగాపురం వరకు దాదాపు మూడు లక్షల మంది ప్రజలు సామూహిక యోగా ప్రదర్శనలు చేశారు. అదే సమయంలో రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో దాదాపు 2 లక్షల మంది ఆసనాలు వేశారు. సముద్రంలో యుద్ధ నౌకలపై నేవీ సిబ్బంది, వారి కుటుంబాలు వేసిన యోగసనాలు అందరినీ ఆకర్షించాయి. అంతకు ముందు ప్రధాని మోదీ యోగా స్మారక పోస్టల్ స్టాంప్ విడుదల చేశారు.

# చరిత్ర సృష్టించాం



-మొదటిపేజీ తరువాయి

"రాష్ట్రవ్యాప్తంగా 2.45 కోట్ల మంది రిజిస్టర్ చేసుకున్నారు. వీరిలో 25 వేల మందికి ధ్రువపత్రాలు ఇద్దామనుకుంటే, ఆ సంఖ్య 1.8 లక్షలకు చేరింది." అని చంద్రబాబు తెలిపారు. "విశాఖలో యోగా డే నిర్వహణకు అవకాశం ఇచ్చిన ప్రధానికి కృతజ్ఞతలు. మంత్రులు, అధికార యంత్రాంగం బాగా పనిచేశారు. ప్రత్యేకించి విశాఖ జిల్లా కలెక్టర్ సహా ప్రతి ఒక్కరూ కృతనిశ్చయంతో చిన్నపాటి ఇబ్బంది రాకుండా ఏర్పాట్లుచేశారు. ప్రజాప్రతినిధులంతా సంఘీభావంతో పనిచేశారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో కలిసి కార్యక్రమం విజయవంతానికి కృషి చేశాను" అని తెలిపారు.

### యోగా గేమ్ చేంజర్

"పురుగుమందులు, ఎరువులతో భూమి విషతుల్యమైంది. ఇటువంటి భూమిలో పండే ఆహారం మనం తీసుకుంటున్నాం. ఒకప్పుడు దేశానికి అన్నం పెట్టిన పంజాబ్ నుంచి ప్రతిరోజూ ఢిల్లీకి క్యాన్సర్ రోగులు వెళ్తున్నారు. కాలు విరిగినా, గుండెకు ఆపరేషన్ జరిగినా శరీరం దెబ్బతింటుందది. అందుకే ప్రతిరోజు ఒక గంటపాటు యోగా చేయాలి. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటే అటు కుటుంబానికి, ఇటు రాష్ట్రానికి భారం కాకుండా ఉంటారు. ప్రజారోగ్యంపై ప్రభుత్వం చేసే ఖర్చు కూడా తగ్గుతుంది. యోగాను రాష్ట్రంలో ప్రోత్సహించేలా కార్యాచరణ రూపొందిస్తాం. ప్రజల ఆరోగ్యంపై డిజిటల్ రికార్డులు తయారుచేస్తాం. యోగా, నేచురోపతి, ఆయుర్వేదం, ప్రకృతి వ్యవసాయం గేమ్ చేంజర్ అవుతాయి. యోగాతో హింసాప్రవృత్తి తగ్గి, శాంతి కలుగుతుంది." అని అన్నారు.

యోగాసనాలు వేసిన మోదీ, బాబు, పవన్

ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ప్రజలతో కలిసి యోగాసనాలు వేశారు. యోగాంధ్ర కార్యక్రమంలో ప్రసంగాలు పూర్తయిన తరువాత వేదిక దిగి వచ్చి ప్రజల మధ్య కూర్చొన్నారు. దాదాపు దాదాపు 50 నిమిషాల పాటు యోగా చేశారు. యోగా ఇన్‌స్ట్రక్టర్ చెప్పిన ఆసనాలన్నీ వేసి వారు అందరినీ ఆశ్చర్యంలో ముంచెత్తారు. వీరి తో పాటు వెనుక మరో కంపార్టుమెంట్లో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఆసనాలు వేశారు.

### 2 గిన్నిస్ రికార్డులు

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని విశాఖ నగరంలో నిర్వహించిన రెండు కార్యక్రమాలకు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు దక్కింది. ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకూ 30.16 కిలోమీటర్ల మేర 3,03,654 మందితో చేపట్టిన యోగా ప్రదర్శన గిన్నిస్ రికార్డును సొంతం చేసుకుంది. 2023లో గుజరాత్‌లోని సూరత్‌లో 1.47 లక్షల మందితో యోగా నిర్వహించడమే ఇప్పటివరకూ రికార్డుగా ఉంది. ఇప్పుడు దాన్ని అధిగమించి సరికొత్త రికార్డును సృష్టించినట్టయింది. అలాగే, శుక్రవారం సాయంత్రం ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో 22,122 మంది గిరిజన విద్యార్థులు 108 నిమిషాల్లో 108 సార్లు సూర్య నమస్కారాలు చేశారు. ఈ కార్యక్రమానికి కూడా గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ చోటు దక్కింది.

### శభాష్.. లోకేశ్!

యోగాంధ్ర సక్సెస‌పై మోదీ ప్రశంస

యోగాంధ్ర కార్యక్రమం విజయవంతంలో కీలకపాత్ర పోషించిన రాష్ట్ర ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖల మంత్రి లోకేశ్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసించారు. ఈ కార్యక్రమం నిర్వహణలో లోకేశ్ చొరవ, పనితీరు గురించి తెలుసుకున్న ప్రధాని మోదీ వేదికపైనే ఆయనను అభినందించారు. యోగాంధ్ర విజయవంతంలో లోకేశ్ పాత్ర మరువలేనిదన్నారు.ఇలాంటి కార్యక్రమాలను ఏ విధంగా జనంలోకి తీసుకెళ్లగలమో గత నెల, నెలన్నర రోజులుగా ఆయన చేసి చూపించారని కొనియాడారు. ఆయనను ప్రజలు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కాగా, విశాఖలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహణకు ప్రభుత్వం ఏర్పాటుచేసిన మంత్రుల సబ్ కమిటీలో లోకేశ్ కీలక సభ్యుడు. పది రోజుల ముందే విశాఖపట్నం వచ్చి ఆంధ్రా యూనివర్సిటీలోని సాగరిక హాలులో అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. కమాండ్ కంట్రోల్ రూమ్ పనితీరును పరిశీలించారు. సమీక్ష నిర్వహించేందుకు ఐదు రోజుల క్రితం ముఖ్యమంత్రి చంద్రబాబు విశాఖ వచ్చినప్పుడు కూడా ఆయనతో పాటు వచ్చి సమీక్షలో పాల్గొన్నారు. పార్టీ శ్రేణులకు జన సమీకరణపై పలు సూచనలు చేశారు.

# ఏపీలో రఫ్ఫా..రఫ్ఫా రాజకీయాలు






**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ లో ప్రస్తుతం రాజకీయాలు ప్రతి రోజూ హీటెక్కుతున్నాయి. ఎన్నికలయి ఏడాది పూర్తి కాక ముందే అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య మాటల యుద్ధం మొదలయింది. 2019లో టీడీపీ పార్టీ ఓడిపోయినప్పుడు కూడా ఇంతే.ఏడాదిలోనే అప్పుడు కూడా రాజకీయాలు వేడెక్కాయి. ఎన్నికల వరకూ కొనసాగాయి. ఇప్పుడు కూడా అదే పరిస్థితి కనిపిస్తుంది. తాజాగా మాజీ ముఖ్యమంత్రి పల్నాడు జిల్లా పర్యటనతో మరింత హీటెక్కాయి. రప్పా రప్పా రాజకీయాలు నడుస్తున్నాయి. పుష్ప సినిమాలో డైలాగులు నేరుగా పొలిటికల్ స్క్రీన్ పై ప్రత్యక్షమవుతున్నాయి. మాటల యుద్ధం మొదలయింది. ఇద్దరు ఎవరికి వారు తగ్గేదిలేదు అన్నట్లుగానే చంద్రబాబు, జగన్ వ్యవహరిస్తున్నారు. ప్రధానంగా యువతను ఆకట్టుకునేందుకు ఇలాంటి నినాదాలతో నేతలు ముందుకు వెళుతున్నారా? అన్నఅనుమానం అందిరిలోనూ కలుగుతుంది.జగన్ పల్నాడు జిల్లాలో పర్యటనలో ఇద్దరు మరణించారని, వారి మృతి జగన్ కారణమని టీడీపీ నేతలు అంటున్నారు. అయితే 2024 ఎన్నికలకు ముందు కందుకూరులో,గుంటూరులో తొక్కిసలాట జరిగి పదుల సంఖ్యలో అమాయకులు మరణించిన విషయాన్ని వైసీపీ నేతలు తమ సోషల్ మీడియా పోస్టుల ద్వారా గుర్తు చేస్తున్నారు. నాడు ఇరుకు సందుల్లో పెట్టి జనం వచ్చారని నమ్మించే ప్రయత్నం చేయబట్టే కందుకూరులో అంత మంది మరణించడానికి కారణమని నాడు అధికారంలో ఉన్న వైసీపీ చెప్పి రాష్ట్రమంతటా సభలు, సమావేశాలపై ఆంక్షలు విధిస్తే, నేడు జగన్ పర్యటనపై ఆంక్షలు విధిస్తూ మూడు వాహనాలకు, వందమందికిమించి వెళ్లడానికి వీలు లేదని చెబుతోంది. మానవతను పెంపొందించే సామూహిక ప్రక్రియ అధికారంలో ఎవరున్నా... నాడు జగన్ అయినా నేడు చంద్రబాబు అయినా ఒకటే లక్ష్యం. సభలకు, సమావేశాలకు, పర్యటనలకు ఎక్కువ మంది జనం వచ్చినట్లు కనపడితే అది సామాన్య ప్రజలపై ప్రభావం పడుతుందేమోనన్న ఆందోళన కట్టడి చేయడానికి కారణమంటున్నారు. ప్రధానంగా ప్రధాన మీడియా మరుగున పడిపోయి సోషల్ మీడియా విస్తృతంగా పెరిగిన నేటి కాలంలో పర్యటనలకు హైప్ రావడం ఇష్టం లేకనే ఇలాంటి అనవసర ఆంక్షలు పెడుతున్నారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. నాడు జగన్ ఏపీలో రాజకీయ సభలు, సమావేశాలకు ఏకంగా ఒక జీవోను విడుదల చేశారు. దానిపై అప్పట్లో చంద్రబాబు న్యాయపోరాటం చేశారు.నేడు చంద్రబాబు ప్రభుత్వంలో కూడా అదేరకమైన ఆంక్షలు విధిస్తుండటంతో ఏపీ పాలిటిక్స్ నిజంగానే రప్పా రప్పాగానే నడుస్తున్నాయంటున్నారు. ఇద్దరిలో ఎవరూ సుద్దపూసలు కాదు. పుణ్యాత్ములు కాదన్నది సామాన్యుల మాటగా వినిపిస్తుంది. ఇక వైసీపీ అధికారంలోకి రాగానే జాతరలో పొట్టేళ్లను నరికినట్లు రప్పారప్పా నరికేస్తామంటూ జగన్ పల్నాడు పర్యటనలో ఫ్లెక్సీలు వెలిశాయి.అయితే ఆ ఫ్లెక్సీపట్టుకుంది గతంలో టీడీపీ కార్యకర్త అని వైసీపీనేతలు చెబుతున్నారు. అసలు రప్పా రప్పా అంటూ పుష్పసినిమాడైలాగు చెబితే తప్పేంటి.. అడ్డంగా తల అటు ఇటూ ఊపినా కేసులు పెట్టడం కామన్ అయిందని వైసీపీ అధినేత జగన్ వ్యాఖ్యానించారు. ఇదేమి రాజకీయం అంటూ ప్రశ్నించారు. దీనికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కౌంటర్ ఇస్తూ నాయకులకు హుందాతనం ఉండాలని, ఒకవైపు యోగా డే వేడుకలు జరుగుతుంటే మరికొందరు రప్పా రప్పా అంటున్నారన్నానిఎద్దేవా చేశారు. ఒకప్పుడు ఊళ్లలో గ్రామ దేవతలకు పొట్టేళ్లను బలి ఇచ్చేటప్పుడు రప్పా రప్పా అనేవారని, ఇష్టానుసారంగా టెర్రరిజం క్రియేట్ చేస్తే ఊరుకోబోమని చంద్రబాబు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. దీంతో మొత్తం మీద ఏపీలో రప్పా రప్పారాజకీయం ఎటువైపు దారి తీస్తుందోచూడాలి.

## సరికొత్త చరిత్ర..

-మొదటిపేజీ తరువాయి

మోదీ యోగాంధ్రకు విశేష ప్రాచుర్యం కల్పించారని అన్నారు. ఇంత పెద్ద వేడుకను చిన్న ఇబ్బంది కూడా లేకుండా సాంకేతిక సాయంతో విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికీ అభినందనలు తెలియజేశారు.

### అందరికీ అభినందనలు

యోగాంధ్ర పిలుపుతో అర్ధరాత్రి లేచి అన్ని వయసుల వారు వచ్చేశారన్నారు. 26 జిల్లాల్లో 26 థీమ్ బేస్ యోగా నిర్వహించామన్నారు. 100 పర్యాటక ప్రదేశాల్లో అనుకుంటే 101 చోట్ల చేశారని తెలిపారు. లక్షకు పైగా ప్రదేశాల్లో రెండున్నర కోట్లమంది యోగా చేసినట్లు వెల్లడించారు. విశాఖలో 10 ఏళ్ల క్రితం హుద్ హుద్ పరిణామాలను ఈ సందర్భంగా సీఎం గుర్తుచేసుకున్నారు. నాడు దీపావళి టపాసులు కాల్చొద్దంటే మానేశారని.. నేడు యోగాకు రమ్మంటే ఉత్సాహంగా తరలివచ్చారని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో భాగస్వాములైన ప్రతీ ఒక్కరికీ సీఎం అభినందనలు తెలియజేశారు.

### ప్రధానికి సీఎం కృతజ్ఞతలు

11వ అంతర్జాతీయ యోగా డే నిర్వహణపై ప్రత్యేక డిక్లరేషన్ ప్రకటిస్తామన్నారు. గేమ్ ఛేంజర్‌గా నిలిచిన ఈ వేడుకకు ఓ లాజికల్ ముగింపు ఇస్తామని తెలిపారు. యోగా వల్ల కుటుంబానికి భారం కాదని.. రాష్ట్రానికి భారం కాదని గుర్తించాలన్నారు. ఇంకా పెద్ద ఎత్తున యోగాంధ్రను ప్రోత్సహిస్తామని చెప్పారు. డిజిటల్ హెల్త్ కార్డులకు సంబంధించి బిల్ గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి నూతన ఒరవడిలు సృష్టిస్తున్నామన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుతూ వైద్య ఖర్చులు బాగా తగ్గేలా ఈ ప్రాజెక్టు రూపొందుతోందన్నారు. మంత్రి లోకేష్ నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘం పనితీరు వల్ల ప్రజా చైతన్యం పెరిగిందని ప్రధాని గుర్తించారన్నారు. వాస్తవాలు లేకుంటే ప్రధాని మాట్లాడరని.. ప్రధాని ప్రశంసలకు సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్రానికి ఒక కొత్త దిశ

ఏపీలోని విశాఖలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమంపై మంత్రి నారా లోకేష్ తాజాగా స్పందించారు. ఈ కార్యక్రమం నిర్వహణపై సంతోషం వ్యక్తం చేస్తూ, ప్రధాని నరేంద్ర మోదీ ఆంధ్రుల కోరికలను నెరవేర్చుతున్నారని అభిప్రాయం వ్యక్తం చేశారు. యోగాంధ్ర విజయవంతంగా నిర్వహించబడటంతో, మాకు గురుతర బాధ్యత నెరవేరిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రెండు వరల్డ్ గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ నెలకొల్పినట్లు చెప్పారు. యోగాంధ్ర కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అట్రాక్షన్ గా నిలిచిందన్నారు.

### అనుకున్న దానికంటే..

ప్రధానికి గిన్నిస్ రికార్డు కానుక ఇవ్వాలని యోగాంధ్ర నిర్వహించామని, ఆశించిన దాని కంటే ఎక్కువ మంది దీని కోసం వచ్చినట్లు చెప్పారు. ఈ క్రమంలో ప్రజల్లో వచ్చిన చైతన్యం వల్లనే యోగాంధ్ర విజయవంతమైందని మంత్రి లోకేష్ అన్నారు. ప్రధాని మోదీ అభినందించడం తనకు చాలా ఆనందంగా ఉందని, ఆయన పిలుపు మేరకు ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారని వెల్లడించారు. ఏర్పాట్లన్నీ పకడ్బందీగా చేయడం వల్లే యోగాంధ్ర ప్రశాంతంగా ముగిసిందన్నారు. ప్రధాని వ్యాఖ్యలను బాధ్యతగా స్వీకరిస్తున్నానని ఆయన పేర్కొన్నారు.

### 99 పైసలకే ఎకరా భూమి

'యోగాంధ్ర కార్యక్రమం ఆంధ్రుల విజయం. అన్ని ప్రాంతాలకు అభివృద్ధిని వికేంద్రీకరిస్తాం. దక్షిణ భారతదేశంలో ఉన్నతమైన ఐటీ హబ్‌గా విశాఖను తీర్చిదిద్దుతామని' మంత్రి లోకేష్ ఈ సందర్భంగా తెలిపారు. విశాఖలో ఐదు లక్షల ఐటీ ఉద్యోగాలు తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఐటీని ప్రోత్సహించాలంటే మెరుగైన సదుపాయాలు అందించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. 99 పైసలకే ఎకరా భూమి ఇవ్వడం వల్ల టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు రాష్ట్రంలోకి వచ్చాయని మంత్రి లోకేష్ వివరించారు.

### రాష్ట్రానికి ఒక కొత్త దిశ

ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో అభివృద్ధి, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం, రాష్ట్రం ఆర్థిక స్థితిని మెరుగుపరచడం వంటి అంశాలు ముఖ్యమైనవని ప్రస్తావించారు మంత్రి లోకేష్. మా ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. యువతకు మంచి అవకాశాలు కల్పించడం, రాష్ట్ర అభివృద్ధికి దోహదపడటమే మా లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ విధంగా యోగాంధ్ర కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒక కొత్త దిశను చూపించిందన్నారు. ప్రజల చైతన్యం, ప్రభుత్వ చర్యలు, ప్రైవేట్ రంగం సహకారం కలిసినప్పుడు రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందన్నారు నారా లోకేష్.

## విశాఖ వేదికగా యోగాంధ్ర వరల్డ్ రికార్డ్

-మొదటిపేజీ తరువాయి

విజయవంతం చేయడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఎనలేని కృషి చేశారని చెప్పారు. ఒక్క విశాఖలోనే కాక ఏపీవ్యాప్తంగా దాదాపు రెండు కోట్ల మందికి పైగా ప్రజలు యోగాసానాల్లో పాల్గొని చరిత్ర సృష్టించారని అన్నారు. ప్రజలు, కూటమి నేతలు, అధికారులు సమన్వయంతో యోగాంధ్రని విజయవంతం చేశారని మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపుతో శనివారం తెల్లవారుజామునే యోగాలో పాల్గొనేందుకు ప్రజలు తరలివచ్చారని %ఎపీ=ణూ% చైర్మన్ ఎంపీ ప్రణవ్ గోపాల్ తెలిపారు. ముఖ్యమంత్రి మాటలకు ఉత్తరాంధ్ర ప్రజలు ఇచ్చే గౌరవం ఇదని అన్నారు. విశాఖపట్నం వేదికగా యోగా దినోత్సవం గిన్నిస్ రికార్డ్ సాధించటం దేశానికి గర్వకారణమని ఉద్ఘాటించారు. ప్రజలు, యోగా సాధకులు స్వచ్ఛందంగా యోగాంధ్రలో పాల్గొన్నారని తెలిపారు ఎంపీ ప్రణవ్ గోపాల్. ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయమని ఎంపీ ప్రణవ్ గోపాల్ అన్నారు. అందుకు ప్రజలు తమవంతు సహకారం యోగాలో పాల్గొని అందించారని చెప్పారు. యోగాంధ్రతో ప్రపంచం అంతా విశాఖపట్నం వైపు చూసిందని వెల్లడించారు. యోగాంధ్రతో విశాఖపట్నం ఖ్యాతి మరోసారి ప్రపంచానికి తెలిసిందని తెలిపారు. ఈ సందర్భంగా యోగాంధ్రని విజయవంతం చేసిన ప్రజలకు, కూటమి నేతలకు, అధికారులకు ఎంపీ ప్రణవ్ గోపాల్ కృతజ్ఞతలు తెలిపారు.

## యోగాసనం మనిషి దినచర్యలో భాగం కావాలి





**స్వర్ణసాగరం, వాకాడు**

యోగాసనం మనిషి దినచర్యలోభాగం కావాలని వాకాడు తహసీల్దారు రామయ్య సూచించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలలో శనివారం నిర్వహిం చిన అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలలో ఆయన పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఆయన పాఠశాల విద్యార్థుల చేత వివిధ ఆసనాలు వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మనిషికి సమస్త సౌకర్యాలు ఉన్నప్పటికీ మనశ్శాంతి కరువైందన్నారు. యోగాసనం ద్వారా మన శ్శాంతి పొందవచ్చన్నారు. మందులు, మాత్రలు కేవలం శరీరాని కే ఉపయోగపడతాయని కానీ, మనసుకు కావాల్సింది మనశ్శాంతి అన్నారు. అది యోగ వల్లే మాత్రమే సాధ్యమవుతుందన్నారు. అందుకే యోగాసనం మనిషి దినచర్యలో భాగం కావాలన్నారు. మనిషి స్వరూపాన్ని తెలుసుకోవడానికి యోగా ఎంతో ప్రాధాన్యతమైందన్నారు. యోగాసనాలతో పాటు మన శరీరాన్ని కూడా తగిన ఆహారంతో పుష్టిగా ఉంచుకో వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు సందీప్ ఎంపీడీవో శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీసిటీలో వేడుకగా అంతర్జాతీయ యోగా దినోత్సవం






**శ్రీసిటీ, స్వర్ణ సాగరం జూన్ 21, 2025:**

శ్రీసిటీలో శనివారం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని అత్యంత వేడుకగా, ఉత్సాహంగా నిర్వహించారు. శ్రీసిటీ వైస్ ప్రెసిడెంట్ (కస్టమర్ రిలేషన్స్) సి.రమేష్ కుమార్ ఆధ్వర్యంలో ఉదయం 7 గంటలకు స్థానిక విజిటర్స్ సెంటర్ ఆవరణలో జరిగిన యోగా కార్యక్రమంలో సుమారు 270 మంది పాల్గొన్నారు. భారతదేశంలో ప్రారంభమైన పురాతన అభ్యాసన యోగాను ప్రోత్సహిస్తూ ఏటా అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకుంటున్నట్లు ఈ సందర్భంగా రమేష్ కుమార్ పేర్కొన్నారు. 'ఒకే భూమి, ఒకే ఆరోగ్యం కోసం యోగా' థీమ్‌గా ఈ ఏడాది అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యోగా గురువు, ఏపీ స్పోర్ట్స్ ఎడ్యుకేషన్ అసోసియేషన్ కార్యదర్శి ఎ.కోదండం ప్రత్యేక అతిథిగా విచ్చేసి, కార్యక్రమంలో పాల్గొన్న వారికి సూర్య నమస్కారాలు, వివిధ శ్వాస వ్యాయామాల పట్ల శిక్షణ ఇవ్వడంతో పాటు యోగా వలన కలిగే పలు ప్రయోజనాలను వివరించారు.

యోగా దినాన్ని పురస్కరించుకుని శ్రీసిటీ డైరెక్టర్ (CSR) నిరీషా సన్నారెడ్డి తన సందేశంలో, యోగా ప్రాచీన భారతావని మానవాళికి అందించిన అమూల్య బహుమతి అని పేర్కొన్నారు. యోగా సాధన ద్వారా శారీరక, మానసిక దృఢత్వాన్ని పొందవచ్చన్నారు. దైనందిక జీవితంలో యోగాను ఒక భాగం చేసుకొని, తద్వారా మంచి ఆరోగ్యం, చక్కని మానవ సంబంధాలు, మంచి ఆలోచనలను పొందాలని సూచించారు. యోగ ప్రాముఖ్యత దృష్ట్యా శ్రీసిటీ నివాస సముదాయంలో సర్టిఫైడ్ ట్రైనర్ ద్వారా ప్రతిరోజూ యోగ తరగతులు నిర్వహిస్తున్నామని, శ్రీసిటీ కమ్యూనిటీ దానిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. యోగా కార్యక్రమంలో శ్రీసిటీ పరిశ్రమల ప్రతినిధులు, ఉద్యోగులు, పోలీసులు, స్థానిక వివిధ పాఠశాలల విద్యార్థులు, పరిసర గ్రామాల ప్రజలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. నిర్వాహకులు వివిధ యోగా భంగిమలు కలిగిన చార్ట్ లను అభ్యాసకులకు అందించారు. శ్రీసిటీ ఫౌండేషన్ సీనియర్ మేనేజర్ సురేంద్ర కుమార్ నిర్వహణ ఏర్పాట్లను పర్యవేక్షిం చారు. యోగా గురువు ప్రదర్శించే యోగాసనాల ప్రాము ఖ్యత మరియు ప్రయోజనాలను అవినాష్ కన్న వివరిం చారు. ఇంకా వివిధ పరిశ్రమలలో యోగా దినోత్సవాన్ని జరుపుకున్నారు. హావెల్స్ లాయిడ్‌లో జరిగిన యోగా కార్యక్రమంలో ప్లాంట్ హెడ్ గిరీష్ చందర్, పలువురు సీని యర్ ఎగ్జిక్యూటివ్‌లతో పాటు అన్ని విభాగాల ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలి పట్ల పెరుగుతున్న అవగాహన మరియు నిబద్ధతను ఇది ప్రతిబింబిస్తుంది.

**ఆయుర్వేద వైద్య శిబిరం..**

యోగా వేడుకల అనంతరం విజిటర్స్ సెంటర్ ఆవరణలో ప్రత్యేక ఆయుర్వేద శిబిరం నిర్వహించారు. శ్రీసిటీలోని తులసి ఆయుర్వేద ఆసుపత్రికి చెందిన డాక్టర్ శివప్రసాద్, వైద్య బృందం ఇందులో పాల్గొన్నారు. యోగాకు హాజరైన పలువురికి ఇందులో వైద్య సేవలు అందించడంతో పాటు సహజ ఆరోగ్యం మరియు ఆరోగ్యకరమైన జీవనశైలి పద్ధతులపై అవగాహన కల్పించారు.








తిరుపతి

చిత్తూరు నెల్లూరు అనంతపురం

విలేకరులు కావలెను

సంప్రదించండి : 9440352036

## "యోగ వ్యాయామంతో సంపూర్ణ ఆరోగ్యం"



**ఆయుష్ వైద్యులు రాజ్యలక్ష్మి యోగ శిక్షకురాలు మాధురి**

**తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం జూన్ 21**

యోగ వ్యాయామం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చు అని ఆయుష్ వైద్యులు రాజ్యలక్ష్మి యోగ శిక్షకురాలు వి మాధురి పేర్కొన్నారు. ప్రపంచ యోగా దినోత్సవం పురస్కరించుకొని తోటపల్లి గూడూరు బిట్టు వన్ సచివాలయ పరిధిలో పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు స్థానిక నేతల ఆధ్వర్యంలో యోగ కార్యక్రమం నిర్వహించారు. యోగ శిక్షకురాలు వి మాధురి వివిధ ఆసనాలు వాటి ప్రయోజనాలు ప్రయోగాత్మకంగా వివరించారు. ఈ యోగాసనాలు స్థానికులను విశేషంగా ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో స్థానిక నేత మన్నెం జితేంద్ర సహకార బ్యాంక్ సెక్రటరీ ప్రసాద్ సచివాలయ సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు

## కోడూరు మోడల్ ప్రైమరీ పాఠశాలలో చిన్నారుల యోగ ప్రదర్శనలు



**తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం జూన్ 21**

ప్రపంచ యోగా దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని కోడూరు మోడల్ ప్రైమరీ పాఠశాలలో శనివారం కోడూరు 2 సచివాలయ పర్యవేక్షణలో చిన్నారు లతో యోగ ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు యోగ ప్రాధాన్యతను వివరించారు. విద్యార్థుల ద్వారా నినాదాలు చేయించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు బిభారతీదేవి ఉపాధ్యాయులు వి మాధవి టి సునీల్ దేవ ప్రసాద్ హజరత్ పంచాయతీ కార్యదర్శి పెంచలయ్య సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ హరీష్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## నరుకూరు సచివాలయంలో యోగా



**తోటపల్లి గూడూరు జూన్ 21**

మండలంలోని నరుకూరు సచివాలయం ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ యోగా దినోత్సవం పురస్కరించుకొని యోగాసనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నం శ్రీనివాసులు అరికాటి వెంకటేశ్వర్లు నావూరు వెంకయ్య సచివాలయ అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు

## సౌతాములూరులో యోగాంధ్ర




**తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం జూన్ 21**

మండలంలోని సౌత్ఆములూరు ప్రాథమిక పాఠశాలలో శనివారం యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు.విద్యార్థుల ద్వారా యోగాసనాలు చేయించారు. యోగా ప్రాధాన్యతను ఆహార నియమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేత చావా రమేష్ నాయుడు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వినయ్ ప్రధానోపాధ్యాయులు ఎస్ వరప్రసాద్ ఉపాధ్యాయులు షేక్ అహ్మద్ బాషా వీఆర్వో టి నవీన్ కుమార్ పాఠశాల వైస్ చైర్మన్ వి గిరిజా కుమారి సహఉపాధ్యాయులు కే వసంత లక్ష్మి బి ఎఫ్ సి విద్యుల్లత కే సునీత డిజిటల్ అసిస్టెంట్ బి మస్తాన్ బాబు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

## "ఎం వి ఆర్ ఆర్ జడ్పీ హైస్కూల్లో"యోగాంధ్ర"



**అలరించిన యోగాసనాలు**

**ఇందుకూరుపేట స్వర్ణసాగరం జూన్ 21**

మండలంలోని ఎం.వి.ఆర్.ఆర్. జడ్పీ హైస్కూల్లో వ్యాయామ ఉపాధ్యాయులు షేక్ ముజీర్ ఆధ్వర్యంలో శనివారం పాఠశాల విద్యార్థులచే వివిధ ప్రక్రియలలోయోగాంధ్ర డే సందర్భంగా యోగాసనాలు ప్రయోగాత్మకంగా చేయించారు. ఈ సందర్భంగా యోగాసనాలు ప్రాధాన్యత ఆరోగ్యం విషయాలను గురించి వక్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం నాగేశ్వరరావు ఉపాధ్యాయ ఆరోగ్య సిబ్బంది ఆశా వర్కర్లు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## కుడితిపాలెంలో అలరించిన యోగాసనాలు



**ఇందుకూరుపేట స్వర్ణ సాగరం జూన్ 21**

మండలంలోని కుడితిపాలెం ప్రాథమిక పాఠశాలలో శనివారం ప్రపంచ యోగా దినోత్సవం పురస్కరించుకొని వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు యోగాసనాల ప్రాధాన్యతను ఆహార నియమాలను కూలంకషంగా వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం గురవయ్య సహ ఉపాధ్యాయులు షేక్ గౌస్ బాషా రాఘవ నాయుడు, భాగ్యలక్ష్మిఎం భాస్కర్ వై భాస్కర్ శైలజ ఎన్ శ్రీనివాసులు శేషమ్మ విజయలక్ష్మి షేక్ హసీనా పర్యవేక్షకునిగా మల్లికార్జున్ స్థానిక నేతలు అప్పాని శ్రీనివాసులు ఇస్మాయిల్ శ్రీనివాసులు రెడ్డి దొడ్ల మల్లికార్జున్ చెన్నయ్య కోదండయ్య పరంధామయ్య గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## గురుకుల పాఠశాలలో జూలై చివరి తేదీ వరకు అడ్మిషన్లను తీసుకుంటాం



**బంగారుపాలెం.స్వర్ణసాగరం.జూన్ 21**

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాలెం మండల కేంద్రంలోని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల నందు మూడవ తరగతి నుండి పదవ తరగతి వరకు 2025 వ సంవత్సరం జూలై 31వ తేదీ వరకు ఎస్సీ ఎస్టీ బాలురలను తీసుకోనున్నట్లు ప్రిన్సిపల్ వెంకటసుబ్బయ్య శనివారం పత్రిక ప్రకటనలో వివరించారు. విద్యార్థులకు మెరుగైన వసతులతో పాటు, విద్య బోధన,మంచి భోజనం ఇవ్వబడునని తెలిపారు. పదవ తరగతి 2025వ సంవత్సరంలో సాయి అనే విద్యార్థికి 485 మార్కులు అత్యధికంగా రావడం జరిగిందని తెలిపారు. చిత్తూరు జిల్లా నుండి గురుకుల పాఠశాలకు అర్హత కలిగిన విద్యార్థులు చేరవచ్చునని, స్కూల్ ప్రారంభం నుండి ఇప్పటివరకు 30 మంది విద్యార్థులు ఏపీ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల బంగారుపాలెం నందు చేరినట్లు తెలిపారు.

## ఈవో ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర



**కాణిపాకం ,జూన్ 21 స్వర్ణసాగరం**

ఆలయ ఈవో ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమం. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానం నందు శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ సూచనల మేరకు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మొదటిగా సిబ్బందితో స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ నిర్వహించి , ఆ తరువాత ర్యాలీగా దేవస్థానం అతిథి గృహం నుండి బయలుదేరి ప్లాస్టిక్ కవర్లు, మరియు ప్లాస్టిక్ డిస్పోజబుల్ నియంత్రణకు ప్రతి షాపు దగ్గరకు వెళ్లి దేవస్థానం ఈవో , సిబ్బంది, ప్లాస్టిక్ నిషేధం పై వారికి వివరించారు , నిషేధం పై కఠిన ఆంచలు ఉంటాయని తెలియజేస్తూ బయో డిగ్రేడిబుల్ కవర్లను వాడాలని షాపులు మరియు హోటల్లో యజమానానికి సూచించారు, ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ , ఈ.ఈ వెంకటనారాయణ, ఏఈఓ లు ధనంజయ, ఎస్వి కృష్ణారెడ్డి, ప్రసాద్, ధనపాల్, సూపర్డెంట్లు వాసు, కోదండపాణి, పి ఎల్ సి వినాయక దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వామివారి దర్శనానికి పోటెత్తిన భక్తులు



కాణిపాకం జూన్ 21 స్వర్ణ సాగరం

కాణిపాకం స్వామివారి దర్శనానికి పోటెత్తిన భక్తులు. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానం స్వామివారి దర్శనార్థమై విచ్చేసిన భక్తులు రద్దీ, భక్తులకు తగిన సౌకర్యాలను ఆలయ అధికారులు దగ్గరుండి పర్యవేక్షించారు, ఆలయ ఈవో ఆదేశాలతో చంటి బిడ్డ తల్లిదండ్రులకు వృద్ధులకు వికలాంగులకు ప్రత్యేక లైన్లో స్వామివారి దర్శనం భాగ్యం కల్పించారు. ఆలయం వద్ద చంటి బిడ్డలకు పాలను దేవస్థానం వారు అందజేస్తున్నారు, వాటిని చంటి బిడ్డ తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా నేడు ప్రధానమంత్రి ఆదేశాల మేరకు యోగాంధ్ర..





విడవలూరు, స్వర్ణ సాగరం జూన్ 21 :

మండలంలో ప్రభుత్వ పాఠశాలలో పిల్లలు పెద్దలు కలిసి యోగాను నిర్వహించారు, ఈ సందర్భంగా ఎంపీడీవో నగేష్ కుమారి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచనల మేరకు నేడు రాష్ట్రవ్యాప్తంగా గత నెల రోజుల నుండి యోగా తరగతులు నిర్వహించడం జరిగిందని అన్నారు, ఈ కార్యక్రమాన్ని ఆసరాగా తీసుకుని మండలంలో 117 సెంటర్లలో పాఠశాలలు మరియు ప్రభుత్వ కార్యాలయాల నందు యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు, ఈ కార్యక్రమంలో యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ఈ కార్యక్రమాన్ని ఇంతటితో ఆపకుండా ప్రతి ఒక్కరికి రోజువారి దినచర్యలో యోగ అనేది భాగమవాలని తెలిపారు.

# స్వామి వారి గో సంరక్షణ ట్రస్ట్ కు విరాళం


కాణిపాకం, జూన్ 21 స్వర్ణసాగరం



గో సంరక్షణ ట్రస్ట్ కు విరాళం. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం గో సంరక్షణ ట్రస్ట్ కి విరాళం 2,300 డాలర్లు, సుమారు విలువ 2,00,000 రూపాయలు, దాత ప్రవీణ్ , హైదరాబాద్ వాస్తవ్యులు, వీరు దేవస్థానం ఈ.వో కార్యాలయం నందు ఈవో పెంచల కిషోర్ కి అందజేశారు, అనంతరం స్వామివారి దర్శనం ఏర్పాటుచేసి ఆశీర్వాద మండపంలో వేదపండితులచే ఆశీర్వాదం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ రవీంద్రబాబు, సూపర్డెంట్ కోదండపాణి, తదితరులు ఉన్నారు.

# కమనీయం సీతారాముల కళ్యాణం కళ్యాణం.

విడవలూరు, స్వర్ణ సాగరం జూన్ 21:



మండలంలోని ముదివర్తి గ్రామం గాంధీనగర్ కాలనీలో వెల సినటువంటి శ్రీ అభయ కోదండ రా మస్వామి యొక్క నాలుగో వార్షికోత్స వం టిడిపి నాయకులు షేక్ రఫీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి అమ్మవార్లకు ఉదయం నుండి వేద పండితుల చేత అభిషేకాలు మరియు పరిమళ పుష్పాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు,అనంతరం స్వామి అమ్మవార్లకు కళ్యాణ మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు,ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణాన్ని తిలకించి స్వామి వారి కృపకు పాత్రులైనారు,అనంతరం విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అడపాల శ్రీధర్ రెడ్డి,బెజవాడ వంశీకృష్ణ రెడ్డి, ఆవుల వాసు,షేక్ ఇమామ్ భాష,ఆలయ కమిటీ సభ్యులు యాటగిరి వెంకయ్య, కవరగిరి దయాకర్, కలపల ధనయ్య, బడుగు పోలయ్య, రవీంద్ర,నాగేంద్ర గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రపంచ యోగా దినోత్సవం

ఆరోగ్యమే మహాబలం అనేది నానుడి..

ఆరోగ్యాన్ని తప్పక కాపాడుకోవాలనేది నేటి ముఖ్యమైన మాట

ఆస్తి, ఐశ్వర్యం, పేరు, హోదా.. ఎన్ని ఉన్నా కొనలేనిది

'ఆరోగ్యం'.

కాపాడుకోవడం ఒక్కటే మార్గం.

దీనికి అద్భుత సాధనం 'యోగా'.. మనిషికి దక్కిన ఓ వరం.

టిడిపి మండల పార్టీ ఉపాధ్యక్షుడు దువ్వూరు శ్రీనివాసులురెడ్డి

స్వర్ణ సాగరం ఓజిలి, జూన్ 21:

యోగా దినోత్సవంగా యావత్ ప్రపంచాన్ని ఒక్కటి చేసిన రోజు. ఇదే రోజున 'యోగాంధ్ర' పేరుతో ఆరోగ్యంపై అవగాహన కల్పించే శుభతరుణం. దేశ ప్రధాని శ్రీ మోదీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కల్యాణ్ గారి దిశానిర్దేశంలో జరుపుకుంటున్న ఈ 'యోగా'న్ని మనమూ సద్వినియోగం చేసుకుందాం. ఆరోగ్యాన్ని కాపాడుకుందాం.. ఆరోగ్యంగా జీవిద్దాం.

మెగామిత్రులే కాకుండా యావత్ మానవాళి ఇందులో భాగస్వామ్యం అవుతారని ఆశిస్తూన్నా. మానమాల గ్రామ పంచాయతీలో టిడిపి మండల పార్టీ ఉపాధ్యక్షుడు దువ్వూరు శ్రీనివాసరెడ్డి యోగాంధ్రా కార్యక్రమంలో పాల్గొన్నారు. యోగాతో మానసిక శారీరిక ఒత్తిడి తొలగి ఆరోగ్యకరమైన జీవితం పొందేందుకు యోగ ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ నిత్యజీవితంలో యోగాను తప్పనిసరి చేసుకోవాలని తెలియజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా యోగా కార్యక్రమం నిర్వహించడం శుభ





పరిణామం అని తెలియజేశారు.

# మానసిక,శరీరక ఆరోగ్యానికి యోగా ఒక గొప్ప వరం





కోట స్వర్ణసాగరం జూన్ 21

కోట మండలం కోటలోని ఏ.వి.కే.ఆర్ ఉన్నత పాఠశాల ఆవరణంలో శనివారం 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను పాఠశాల హెచ్.యం డి.కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కోట మండలం తహసీల్దార్ జయ జయ రావు,ఎంపీడీఓ దిలీప్ కుమార్,యంఈవో దారా మస్తానయ్య లు ముఖ్య అతిధులుగా విచ్చేసి యోగా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పలు శాఖల అధికారులు, సిబ్బంది,సచివాలయాల సిబ్బంది, విద్యార్థిని,విద్యార్థులు,ఉపాధి హామీ పథకం కూలీలు యోగా కార్యక్రమంలో పాల్గొని యోగాసనాలు చేశారు.ఈ సందర్భంగా మండల శాఖ అధికారులు మాట్లాడుతూ మానసిక,శరీరక ఆరోగ్యానికి యోగా వ్యాయామాలు ఒక గొప్ప వరమని యోగా వలన ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని, పేర్కొన్నారు.మానసిక,శారీరిక ఒత్తిడలను యోగ దూరం చేస్తుందని, ధ్యానం వలన మనసు ఉత్తేజంగా ఉంటుందని అన్నారు.ప్రతి ఒక్కరూ తమ నిత్య జీవితంలో యోగా భాగస్వామ్యం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ రాజశేఖర్,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, హౌసింగ్ ఏఈ,ఫిజికల్ డైరెక్టర్లు, ఆయుష్ డాక్టర్స్,పీటి మాస్టారు వల్లి అహ్మద్,భారతీయ జనతా పార్టీ కోట మాజీ అధ్యక్షులు సారంగం రమేష్ బాబు,బిజెపి పార్టీ నాయకులు అంబరీష్,ఆయుష్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది,పీటి మాస్టారు వల్లి అహ్మద్, స్వచ్ఛంద సేవా సంస్థ కార్యకర్తలు,పాఠశాల ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు

# యోగా ద్వారా ఆలోచనలో మార్పులు వచ్చి మానసిక వికాసం, మానవ విలువలు పెంపొందుతాయి... ప్రిన్సిపాల్ సుజాత..





విడవలూరు, స్వర్ణ సాగరం జూన్ 21:

మండల కేంద్రంలోని పి ఆర్ ఆర్ అండ్ వి ఎస్ డిగ్రీ కళాశాల నందు యోగ డే సందర్భంగా యోగాంధ్ర కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ బి.సుజాత ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యోగా చేయడం మనిషి జీవితంలో శారీరక,మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. యోగా ద్వారా ఆలోచనలో మార్పులు వచ్చి మానసిక వికాసం మానవ విలువలను పెంపొందేందుకు దోహదపడుతుందని అన్నారు,ఈ కార్యక్రమంలో విద్యార్థులు, కళాశాల యాజమాన్యం పాల్గొని విజయవంతం చేసినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎన్. మధు ఇతర అధ్యాపక, అధ్యాపకేతర మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పులి వాహనంపై రామలింగేశ్వరుడు..





విడవలూరు, స్వర్ణ సాగరం జూన్ 21 :

మండలంలోని రామతీర్థం గ్రామంలో వెలసియున్న శ్రీ కామాక్షి సమేత

రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి, ఇందులో భాగంగా నేడు బలిజ సంఘం ఆధ్వర్యంలో స్వామి అమ్మవార్లకు వివిధ పరిమళ పుష్పాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం స్వామి అమ్మవార్లు పులి వాహనంపై మేళతాళాలు, బాణాసంచార నడుమ గ్రామ పురవీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవాలను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# కనిగిరి కోర్టు లో ఘనంగా యోగ దినోత్సవం





కనిగిరి స్వర్ణ సాగరం జూన్ 21

11 వ అంతర్జాతీయ యోగ దినోత్సవం లో భాగంగా శనివారం కనిగిరి కోర్టు ఆవరణలో మండల న్యాయ సేవధికారి సంస్థ చైర్మన్ జూనియర్ సివిల్ జడ్జి బి.రూపశ్రీ నేత్రత్వంలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా యోగ ఆసనాలు, ప్రాణాయమం, ధ్యానం చేశారు.ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ సభ్యులు,కోర్టు సిబ్బంది, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళపై దాడి ... అకారణంగా దాడి..?




శ్రీరంగరాజపురం: స్వర్ణ సాగరం: (జూన్ 21)

అకారణంగా మహిళపై దాడి చేసిన... దాడి చేసిన వ్యక్తి పై కేసు నమోదు చేయలేదని... అలాగే అతని ని పోలీస్ స్టేషన్ రప్పించాలని.. బాధితురాలుపుల్లూరు క్రాస్ నడిరోడ్డు లో మహిళపై విచక్షణ రహితంగా దాడి చేసిన సంఘటన ఎస్ఆర్ పురం మండలంలో చోటు చేసుకున్నది స్థానికుల కథనం నాగవేణి పోలీస్ స్టేషన్ ఎదుట పత్రిక విలేకరులకు తమ గొడ్ ని ఈ మేరకు ఎస్ఆర్ పురం మండలం పుల్లూరు క్రాస్ రోడ్ నందు నాగవేణి అనే మహిళ శుక్రవారం ఇంటి దగ్గర ఒంటరిగా ఉండడం జరిగింది.ఎగువ ఆర్ఆర్ పురం గ్రామానికి చెందిన దిలీప్ నాయుడు అకారణంగా నాగవేణి అనే మహిళపై విచక్షణరహితంగా దాడి చేయడమే కాకుండా, రొమ్ముపై ఎక్కడబడితే అక్కడ కొట్టడంతో స్పృహ తప్పి పడిపోయింది. అనంతరం ఎస్ఆర్ పురం పోలీస్ స్టేషన్లో పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయినా దాడి చేసిన దిలీప్ నాయుడు పై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో శనివారం ఎస్ఆర్ పురం పోలీస్ స్టేషన్ ముందు పోలీసులు న్యాయం చేయాలి అంటూ నినాదాలు చేశారు. అనంతరం నాకు న్యాయం చేయకుంటే ఆత్మహత్య శరణం అని నాగవేణి తెలిపారు.

# నిత్యజీవితంలో యోగ భాగం కావాలి





## యోగా మీ మనసును ప్రశాంతం చేస్తుంది

### నిత్యం ఒత్తిడిలో ఉండే ప్రజలకు యోగ ఉపసమనం కలిగిస్తుంది

### టీడీపీ సీనియర్ నేత డాక్టర్ దారా అంకయ్య

స్వర్ణ సాగరం ఓజిలి, జూన్ 21:

నిత్యజీవితంలో ప్రజలు గురుకుల పురుగుల జీవితంలో సంపూర్ణ ఆరోగ్యమును పొందాలంటే ప్రతిరోజు యోగాను ఒక భాగంగా గుర్తించి చేయాలని టిడిపి కురుగొండ ఇన్చార్జి, సీనియర్ నేత డాక్టర్ ద్వారా అంకయ్య పేర్కొన్నారు. మండలంలోని కురుగొండ గ్రామంలో బస్టాండ్ సెంటర్ వద్ద శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రజలతో కలిసి యోగాసనాలు చేసారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నేత దారా అంకయ్య మాట్లాడుతూ మాట్లాడుతూ యోగా ద్వారా మన శరీరం మనసు కూడా ప్రశాంతంగా మారుతుందన్నారు. ప్రతిరోజూ కనీసం కొంతసేపు అయినా యోగా చేయడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చన్నారు. యోగా ప్రతి ఒక్కరి జీవనశైలిలో భాగం కావాలని ప్రజలను కోరారు.యోగా మన శరీరాన్ని మరియు మనసును ఆరోగ్యంగా ఉంచడంలో సహాయ పడుతుందన్నారు. నిత్య యోగా అభ్యాసం ద్వారా వ్యాధులు తగ్గుముఖం పడుతాయి. నిత్యం తీవ్ర ఒత్తిడికి గురికావడం, ప్రమాదకర పరిస్థితులను ఎదుర్కోవడం, గంటలపాటు పని చేయడం వంటి కారణాల వల్ల ప్రజలు శారీరక మరియు మానసిక ఆరోగ్యం దెబ్బతింటుందని తెలియజేశారు. యోగ అనేది ఒక గొప్ప ఉపసమనం, ఆరోగ్య సాధనంగా భావించవచ్చన్నారు. యోగ లోని ఆసనాలు, శ్వాస, వ్యాయామాలు ధ్యానం ద్వారా శరీరం మరియు మనస్సు ప్రశాంతంగా మారుతుందని సూచించారు. యోగా చేయడం వలన ఒత్తిడిని తగ్గించడం, శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, పని సామర్థ్యాన్ని పెంచడం లో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. నిత్య జీవితంలో యోగా సాధన చేసుకుంటూ వెళితే సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమం సర్పంచ్ శ్రీలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి కావ్య, ఆయుష్ వైద్యురాలు మంజుల, ఫీల్డ్ అసిస్టెంట్ రవి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భగవాన్ మహావీర్ జైన్ చారిటబుల్ ట్రస్ట్ దాతృత్వం

## 7 లక్షలతో అంబులెన్స్ బహుకరణ

నెల్లూరు స్వర్ణ సాగరం జూన్ 21



నగరంలోని సింహపురి వైద్య సేవా సమితి ఆధ్వర్యంలో నడుస్తున్న జయభారత్ హాస్పిటల్ కు భగవాన్ మహావీర్ జైన్ చారిటబుల్ ట్రస్ట్ వారు 7 లక్షలతో అంబులెన్స్ బహుకరించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు జైన్ మాట్లాడుతూ అత్యధిక వెంటే లెటర్ సౌకర్యం కలిగిన అంబులెన్స్ ను జై భారత్ హాస్పిటల్ కు బహూకరించడం జరిగిందని పేర్కొన్నారు. సింహపురి వైద్య సేవాసమితి ట్రస్ట్ పేదలకు చేస్తున్న సేవలను గుర్తించి డయాలసిస్ ఏర్పాటు లో ను ,ఐసియు నిర్మాణంలోనూ ,క్యాజువాలిటీ పునర్ నిర్మాణంలోనూ ఎంతో అభివృద్ధికి కృషి చేశామన్నారు. మధ్యతరగతి వారికి, పేదవారికి జయ భారత్ హాస్పిటల్ సేవలు ఎనలేనివని పేర్కొన్నారు. కార్పొరేట్ హాస్పిటల్ ను తల్పించే విధంగా వైద్య సేవలు అందుతున్నాయన్నారు. సింహపురి వైద్య సేవా సమితి ట్రస్ట్ వైస్ చైర్మన్ బాలు సుబ్బారావు మాట్లాడుతూ చిన్న అంబులెన్స్ లోనే వెంటిలేటర్ ,ఆక్సిజన్ ,మానిటర్ ఇతర సౌకర్యాలు కలిగిన విధంగా అంబులెన్స్ ను తీర్చిదిద్దడం జరిగిందన్నారు. సామాన్య పేద తరగతి ప్రజలకు తక్కువ ఖర్చుతో దూరప్రాంతాలకు అంబులెన్స్ రోగులను చేర్చడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భగవాన్ మహావీర్ జైన్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మిశ్రమలు జైన్, చంపాలాల్ జైన్, పర్సమానల్ జైన్, దిలీప్ జైన్ ,సింహపురి వైద్య సేవాసమితి కోశాధికారి గుర్రం సుధాకర్ ,పల్నాటి రామదండు, వాత్సల్య ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబశివరావు, జయ భారత్ హాస్పిటల్ జనరల్ మేనేజర్ గురు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# కోర్టు కేసులో భూమిలో విద్యుత్ స్తంభాలు నాటకూడదని అధికారులకు విజ్ఞప్తి

బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.జూన్ 21



చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజవర్గం బంగారుపాలెం మండల పరిధిలోని కల్లూరుపల్లి పంచాయతీలో జయ చంద్రారెడ్డి భార్య మాలతి తమ భూమి మా కుటుంబానికి మా గ్రామంలోని హరి మోహన్ రెడ్డి కి భూ తగాదాలు ఉంది కోర్టులో కేసు నడుస్తున్నది ఇంజక్షన్ ఆర్డర్ కూడా ఉన్నదని హరి మోహన్ రెడ్డి మాకు కరెంట్ కావాలని, కోర్టు కేసు ఉన్న భూమిలో నుండి విద్యుత్ సర్వీస్ లాగాలని ఏఈ కి అర్జీ పెట్టుకోవడం జరిగినది, వారు విద్యుత్ శాఖ వారు వంశ పారంపర్యంగా వస్తున్న భూములో కోర్టు కేసులో ఉన్న భూమిని ఫోల్ నాటుతూ ఉండగా మేము వెళ్లి ఈ భూమి కోర్టు కేసులో ఉంది ఇది మాకు చెందాల్సిన భూమి ఇందులో దయచేసి కోర్టు తీర్పు వచ్చేంతవరకు ఫోల్ నాటకండని తెలపడం జరిగినది, కానీ దౌర్జన్యంగా పోల్ నాటినారు.మేము తీసివేయడం జరిగింది.జరిగిన నష్టానికి విద్యుత్తు శాఖ వారికి నష్టపరిహారం చెల్లిస్తామని తెలిపారు.ఈ భూమి కేసు విషయంగా కలెక్టర్, తాసిల్దార్ వారికి విన్నవించడం జరిగినదని వారు తెలిపారు. కావున ప్రభుత్వ అధికారులు కోర్టు తీర్పు వెలువడే అంతవరకు ఈ భూమిలో ఏటువంటి పనులు చేయరాదని పత్రికా ముఖంగా భూ బాగస్థుల కుటుంబ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జయచంద్రరెడ్డి,సుధాకర్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి, లక్ష్మీపతిరెడ్డి,కిషోర్ రెడ్డి,సూర్యకుమారి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# యోగతో శ్వాస శక్తి ప్రశాంతత కలుగుతుంది..ఆర్డీఓ కేశవర్ధన్ రెడ్డి









## యోగ తో మానసిక ఉల్లాసం పెంపొందుతుంది మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి స్వర్ణ సాగరం జూన్ 21

యోగాతో శ్వాస శక్తి సంపూర్ణ ప్రశాంతత కలుగుతుందని కనిగిరి ఆర్డిఓ కేశవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు.11వ అంతర్జాతీయ యోగ దినోత్సవ సందర్భంగా కనిగిరి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో యోగ దినోత్సవము ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆర్డీవో కేశ వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ శ్వాస ప్రశాంతత శక్తి ప్రతి ఒక్కరికి అవసరమని యోగ చేస్తే శ్వాస శక్తి ప్రశాంతత పెరుగుతుందని ప్రతి ఒక్కరు యోగ చేయాలన్నారు. ఒత్తిడి నుండి విముక్తి పొందాలంటే యోగా ఎంతో ఉపయోగపడుతుందని ప్రతిరోజు యోగా చేసుకోవాలని ఆయన తెలిపారు.కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ యోగ చేయడం ద్వారా మానసిక ఉల్లాసం శారీరక దృఢత్వం పెంపుతుందని సంపూర్ణ ఆరోగ్య వంతులుగా జీవించవచ్చని ఆయన తెలిపారు.ప్రతి ఒక్కరు చిన్నప్పటినుంచే యోగబ్యాసాన్ని అలవాటుగా మార్చుకుని నిరంతరం సాధన చేయాలని ఆయన సూచించారు.ప్రస్తుత జీవన విధానంలో నిత్యం అధిక ఒత్తిళ్లు ఎదుర్కొంటున్నామని తద్వారా అనారోగ్యానికి గురి అయ్యే ప్రమాదం ఉందన్నారు. ఇటువంటి తరుణంలో యోగ పరిష్కారమని యోగ వల్ల నూతన ఉత్తేజం ఉత్సాహంగా పనిచేసేందుకు అవకాశం కలుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కనిగిరి తహసీల్దార్ రవి శంకర్ ఇంచార్జి కమిషనర్ మాధవ్ రావు,మేనేజర్ ప్రసాద్ వివిధ శాఖల అధికారులు సచివాలయం మెప్మా సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మానసిక శరీర ఆరోగ్యానికి యోగ ఒక గొప్ప వరం...

ఏర్పేడు స్వర్ణ సాగరం జూన్21



11 వ అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరియు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు ఏర్పేడు మండలం పల్లం సచివాలయం ఆవరణం లో యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. రాజా కుమార్ మాట్లాడుతూ యోగా మన సంస్కృతి, మన సంపద, శారీరక,మానసిక ఒత్తిడిని తగ్గించే యోగాను నిత్యం ఆచరిద్దామన్నారు. విశాఖ వేదికగా జరిగే 11వ అంతర్జాతీయ యోగ డే నుంచి దీనికి నాందిపలుకుదామన్నారు. అదేవిధంగా పంచాయతీ సెక్రెటరీ సుధాకర్ మాట్లాడుతూ యోగా చేయడం మనిషి జీవితంలో శారీరక,మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. యోగా ద్వారా ఆలోచనలో మార్పులు వచ్చి మానసిక వికాసం మానవ విలువలను పెంపొందేందుకు దోహదపడుతుందని అన్నారు. కార్యక్రమంలో రాజ కుమార్,ధనంజయ, సుబ్బారావు, లోకేష్, వెంకటేశ్వర్లు, మల్లికార్జున్,నవీన్, పంచాయతీ సెక్రెటరీ సుధాకర్ పాల్గొన్నారు.

# అశేష స్పందన అంతర్జాతీయ యోగా దినోత్సవం




స్వర్ణ సాగరం,సూళ్లూరుపేట,జూన్ :

ఎస్.వి.ఎస్.ఎస్.సి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా జూన్ 21 న కళాశాలలో యోగాంధ్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.కళాశాలలోని హాల్లో ప్రత్యేక యోగ కార్యక్రమాన్ని ప్రారంభించారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ఎల్.బి.శంకర్ శర్మ,కళాశాల ఐ.క్యు.ఏ.సి.కోఆర్డినేటర్ డాక్టర్ వి.రాజా,అంతర్జాతీయ యోగా ట్రైనర్ ఆర్. నివేదిత పాల్గొన్నారు.యోగ వల్ల కలిగే ప్రయోజనాలను వెల్లడించారు.మానసిక ఒత్తిడిని ఎదుర్కొనే శక్తి కలుగుతుందని,శారీరకంగా దృఢం కాగలరని తెలియజేశారు.ప్రతి ఒక్కరు,ప్రతి రోజు ఒక గంట యోగా చేయాలని సూచించారు.అంతర్జాతీయ యోగా ట్రైనర్ ఆర్.నివేదిత ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని సూర్య నమస్కారాలతో ప్రారంభించి వివిధ రకాలైన యోగాసనాలు వృక్షాసన,త్రికోణాసన,ఉత్తనాసన,భుజంగాసన,ముక్తాసన మొదలైనవి ప్రాణాయామం చేశారు.ఈ కార్యక్రమం గురించి అందరికీ అవగాహనరావాలని తెలియజేశారు.కళాశాల ఉపాధ్యాయ,ఉపాధ్యాయేతర సిబ్బంది మరియు విద్యార్థిని,విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులకు యోగాసన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి ప్రధమ,ద్వితీయ బహుమతులు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమానికి కళాశాల ఎన్.సి.సి.మేజర్ డాక్టర్ జె.సుబ్రహ్మణ్యం,ఎన్.ఎస్.ఎస్.ప్రోగ్రాం ఆఫీసర్స్ పి.ఏడుకొండలు,బి.శ్రీనివాసులు మరియు యం.అమ్మాజీ,అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు,వాసవి క్లబ్ సభ్యులు వాసవి క్లబ్ ప్రోగ్రాం ఆఫీసర్ వి.సాయిరాం మరియు వాసవి క్లబ్ వనిత మరియు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# యోగా తోనే సంపూర్ణ ఆరోగ్యం



వి కోట స్వర్ణ సాగరం జూన్ 21 :

చిత్తూరు జిల్లా వికోట మండలం లో యోగ సాధన తోనే సంపూర్ణ ఆరోగ్యంతో పాటు జీవితంలో ఎన్నో మంచి మార్పులు వస్తాయని చిత్తూరు జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు తెలిపారు. జూన్ 21 ప్రపంచ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన యోగ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రస్తుత జీవన శైలిలో ప్రతి ఒక్కరు యోగాను దినచర్యగా మార్చుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు యోగా చేస్తూ మానసిక ఉల్లాసాన్ని పొంది ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. ధ్యానం ఎంతో ప్రశాంతతను చేకూరుస్తుందని సంపూర్ణ ఆరోగ్యంగా జీవించడానికి యోగ దోహదపడుతుందన్నారు. అదేవిధంగా మండల కేంద్రమైన అనుమే పల్లి అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ స్వర్ణలతాదేవి ఆధ్వర్యంలో అంగన్వాడి సిబ్బంది యోగ కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో ప్రపంచ యోగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు రంగనాథ్, ఎంపీడీవో ఈశ్వరన్, తాసిల్దార్ ఉదయ్ సంతోష్ , ఎంఈఓ చంద్రశేఖర్ తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు,పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ మంత్రి స్వర్గీయ గుమ్మడి కుతూహలమ్మ జన్మదిన వేడుకలు



## -నివాళులర్పించిన నియోజకవర్గ వైసిపి సీనియర్ నేతలు

గంగాధర నెల్లూరు: (శ్రీరంగరాజపురం) (జూన్ 21)

రాజకీయ ఉద్దండరాలు, మాజీ డిప్యూటీ స్పీకర్, మాజీ మంత్రి స్వర్గీయ గుమ్మడి కుతూహలమ్మ 76వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం గంగాధర నెల్లూరు నియోజకవర్గం ఆమె చిత్రపటానికి ఆమె తనయుడు ఆనగంటి హరికృష్ణ పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, అన్నదానం వితరణ చేశారు. కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ సీనియర్ నేతలు, ప్రస్తుత వైఎస్ఆర్సిపి నేతలు రాష్ట్ర వైఎస్సార్ సీపీ కార్యదర్శి పేట ధనంజయ రెడ్డి, మాజీ సిడి సీఎం బాబు రెడ్డి, మాజీ మండల కన్వీనర్ సురేంద్ర రెడ్డి,రఘునాథరెడ్డి, అనిబ్ భాషాఎంపీటీసీ, ఖాదర్ భాషా, స్థానిక సర్పంచ్ గోవిందయ్య, పెనుమూరు కృష్ణా రెడ్డి, జిల్లా భూత్ కన్వీనర్ వెంకటేసులు రెడ్డి, నాయకులకు చంద్రా రెడ్డి, వైస్ సర్పంచ్ బాలచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ విజయబాబు,దేవరాజు, కుట్టి, భాను చంద్రారెడ్డి, తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఉర్దూ పాఠశాల కొనసాగాలని మైనార్టీల నిరసన

వి.కోట స్వర్ణ సాగరం జూన్ 21 :



చిత్తూరు జిల్లా వి కోట మండలం మండల పరిధిలోని నెర్నపల్లి లో ప్రస్తుతమున్న ఉర్దూ పాఠశాలను యధావిధిగా కొనసాగించాలని ముస్లిం మైనార్టీలు స్థానిక ఎం ఆర్ సి కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టిన సంఘటన చోటుచేసుకుంది. నెర్నపల్లి పంచాయతీ కేంద్రంలో దశాబ్ద కాలంగా కొనసాగుతున్న ఉర్దూ ప్రాథమిక పాఠశాలను ఇటీవల మోడల్ స్కూల్ గా ఏర్పాటుకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ముస్లిం జనాభా అధికంగా ఉన్న గ్రామంలో ఉర్దూ పాఠశాల లేకపోతే మా విద్యార్థుల పరిస్థితి ఏమిటని విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక ప్రజల కు సరైన సమాచారం చెప్పకనే వారి వద్ద సంతకాలు తీసుకుని మోడల్ స్కూల్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపడం పట్ల వారు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామస్తులు ఎం ఆర్ సి కార్యాలయం ఎదుట నిరసన తెలియజేసి మా గ్రామంలో యధావిధిగా ఉర్దూ పాఠశాల కొనసాగే విధంగా చర్యలు చేపట్టాలని వినతి పత్రం సమర్పించారు. ఈ మేరకు స్థానిక ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి దృష్టికి సమస్యను తీసుకెళ్లి మా గ్రామంలో యధావిధిగా విద్యార్థుల సౌకర్యం కోసం ఉర్దూ పాఠశాల కొనసాగే విధంగా స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులు చొరవ చూపాలని వారి కోరారు. అందులో భాగంగా మండల విద్యాశాఖ అధికారి ని వివరణ కోరగా పాఠశాల విషయమై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయమని స్థానిక ప్రజాప్రతినిధులను గాని శాసనసభ్యులను గాని జిల్లా కలెక్టర్ ని గాని కలవమని తెలియజేశారు.

# లీలా లిటిల్ హై స్కూల్ యాజమాన్యం హక్కులు తనదే..

## డాక్టర్ సోమశేఖర్ నాయుడు

శ్రీరంగరాజపురం :స్వర్ణసాగరం: (జూన్ 21)



ఎస్ఆర్ పురం మండలం, పుల్లూరు క్రాస్ రోడ్కు సమీపంలో ఉన్న లీలా లిటిల్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ యాజమాన్యం హక్కులు తనకే చెంది ఉందని , కరస్పాండెంట్, డాక్టర్ సోమశేఖర్ నాయుడు తెలిపారు. శనివారం ఎస్ఆర్ పురం సమీపంలో ఆయన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా యాజమాన్య దారుడు మాట్లాడుతూ దాదాపు 35 సంవత్సరాలు పైగా నా భార్య లీలావతి ప్రోద్బలంతో గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం అందించాలన్నారు . ఆ కారణంగా లీలా లిటిల్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ను స్థాపించడం జరిగిందన్నారు. అందుకు నా మిత్రుడు, నాకు బంధువు , ఒకే తరగతికి చెందడమే కాకుండా, ఇంగ్లీష్ టీచర్ గా ఉండడంతో అప్పటికే ఆయన ప్రభుత్వ ఉద్యోగిగా చేస్తున్న రాజేంద్ర నాయుడు ని పాఠశాల ట్రెజరీగా నియమించుకోవడం జరిగిందన్నారు .అంతే తప్ప అతనికి మా పాఠశాలకు ఎటువంటి రైట్స్ అతనికి లేదు. అనవసరంగా శుక్రవారం మా పాఠశాల ఆవరణంలో ... కనబడే వారికి ఈ పాఠశాల స్థలం నాది అంటూ ... మాట్లాడుతున్నట్టు. మా పాఠశాల ఉపాధ్యాయులు పిల్లలు ఈ క్రమంలో మా పాఠశాల మనోభావాలు దెబ్బతీసేలా... ఆయన కుట్ర పన్నుతున్నారని, అందుచేతనే నాకు వాటా ఉందని మాట్లాడుతుండడం చట్టరీత్యా నేరం. పాఠశాల ఆవరణలో అనవసర మాటలు పలికాడు కాబట్టి అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డాక్టర్ సోమశేఖర్ నాయుడు తెలిపారు. ఇదే విషయం మై గతంలో గ్రామ సమీపంలో ఉన్న పెద్ద మనుషుల సమక్షంలో అతనికి... లోక్ అదాలత్ ద్వారా ఒప్పుకోవటం జరిగింది అన్నారు. ఈ క్రమంలో జరిగిన తంతు రికార్డు పరంగా నాకు అందుబాటులో ఉందని తెలిపారు. అంతేకాకుండా పాఠశాల యాజమాన్య హక్కులు, భూ సంబంధిత ఆకులు లీలావతిపై ఉందన్నారు. ఇకనైనా ఆయన ఇలాంటి వికృత చేష్టలు మానాలని హితవు పలికారు.

# ఓజిలిలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

ఎంపీపీ గడ్డం అరుణ రెడ్డి

క్రమం తప్పకుండా యోగ చేయడం వల్ల రక్తపోటు తగ్గడం, రక్త ప్రసరణ మెరుగుపడుతుంది...తాహసిల్దార్ పద్మావతి

శారీరక ఒత్తిడిని దూరం చేస్తుంది

ఎంపీడీవో విజయలక్ష్మి

ఆరోగ్య సమస్యలు పరిష్కారమవుతాయి

టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు గుజ్జులపూడి విజయ్ కుమార్ నాయుడు







స్వర్ణ సాగరం ఓజిలి, జూన్ 21:

ప్రస్తుత సమాజంలో శారీరక మానసిక ఒత్తిడి లను దూరం చేసేందుకు యోగ ఎంతో ఉపయోగపడుతుందని తహసిల్దార్ పద్మావతి, ఎంపీపీ గడ్డం అరుణ రెడ్డి, ఎంపీడీవో విజయలక్ష్మి, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు గుజ్జులపూడి విజయ్ కుమార్ నాయుడు లు పేర్కొన్నారు. ఓజిలి మండలంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. వాకాటి వారి కండ్రిగ గ్రామంలోని ఏకలవ్య మోడల్ గురుకుల పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం అధికారులు అట్టహాసంగా నిర్వహించారు. యోగాంధ్ర ప్రయోజనాలను వివరించి యోగ ఆసనాలను చేయించడం జరిగిందని ఎంపీడీవో విజయలక్ష్మి తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ యోగా అనేది సున్నితమైన వ్యాయామం, శ్వాస నియంత్రణ మరియు ధ్యానంతో కూడిన పురాతన అభ్యాసమన్నారు. క్రమం తప్పకుండా యోగాభ్యాసం చేయడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల్లో రక్తపోటు తగ్గడం, ఆసనాల వల్ల మరియు రక్త ప్రసరణ శరీరంలో బాగా జరుగుతుందని తెలిపారు. యోగా అనేది వేల సంవత్సరాల నాటి పురాతన భారతీయ తత్వశాస్త్రంగా భావిస్తున్నామన్నారు. ఇది ఆధ్యాత్మిక, జ్ఞానోదయానికి మార్గంగా రూపొందించిందన్నారు. సున్నితమైన వ్యాయామం చేయడం వల్ల మెదడుకు పడే ఒత్తిడి మరియు నిద్రలేని సమస్యలను పోగొట్టుకోవచ్చు తెలియజేశారు. ఇది రోజువారీ ఒత్తిడి నుండి నిశ్శబ్దం మరియు ఉపశమనాన్ని అనుమతిస్తుందన్నారు. యోగాను క్రమం తప్పకుండా సాధన చేస్తే, శారీరక, మానసిక మరియు భావోద్వేగ శ్రేయస్సును సాధించడానికి శక్తివంతమైన గా అధునాతనమైన క్రమశిక్షణగా మారుతుందన్నారు. పిల్లలకు, పెద్దలకు, వృద్ధులకు యోగ విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ పద్మావతి, ఎంపీపీ గడ్డం అరుణ రెడ్డి, ఎంపీడీవో విజయలక్ష్మి, ఎంఈఓ శైలజ, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు గుజ్జులపూడి విజయ్ కుమార్ నాయుడు, టిడిపి సీనియర్ నేత కంకణాల సత్య ప్రసాదరావు, సుధాకర్ రెడ్డి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# “కూటమి పాలనతో రాష్ట్ర ప్రగతి “

## ఇంటింటి పలకరింపులో సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి శృతి దంపతులు

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం జూన్ 21



కూటమిపాలన ద్వారా రాష్ట్ర ప్రగతి ముందుకు సాగుతుందని సర్వేపల్లి నియోజకవర్గ టిడిపి సమన్వయ నేత సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి శృతి రెడ్డి దంపతులు పేర్కొన్నారు

శనివారం మండలంలోని పేడూరు పంచాయతీ కొలిదిబ్బ కృష్ణారెడ్డి పాలెం గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గృహ నిర్మాణ పనులు పూర్తి చేస్తామన్నారు. అంగన్వాడీ కేంద్రాన్ని సురక్షిత ప్రాంతానికి తరలించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు సంక్షేమ పథకాలు అందరికీ అందే క్రమంలో వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. పేడూరు చింతోపు లింక్ రోడ్డు మరమత్తు పనులు త్వరలో చేపట్టి పూర్తి చేస్తామన్నారు. పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు పేనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి బొమ్మి సురేంద్ర. టిడిపి నేతలు సన్నారెడ్డి సురేష్ రెడ్డి సోమిరెడ్డి రేవంత్ రెడ్డి సోమశేఖర రెడ్డి ముత్యాల శ్రీనివాసులు మొగిలిగుంట పోతన చావకోటయ్య నాయుడు చుక్కపల్లి మల్లికార్జున నాయుడు నెల్లిపూడి సుధాకర్ చింతా సీతారామయ్య మాగుంట రమణారెడ్డి తాళ్లూరు జీవరత్నం తాళ్లూరు వెంకటరమణయ్య నరుకూరు వెంకటేశ్వర్లు గోపిరెడ్డి వెంకటేశ్వర్లు సుస్మితా రెడ్డి తలారి ఏడుకొండలు స్థానిక నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవం







వరదయ్య పాలెం స్వర్ణ సాగరం జూన్ 21

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కరిపాకం, ప్రధానోపాధ్యాయులు P. రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించడం జరిగింది.ఇందులో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు యోగసనాలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ యోగా ద్వారా మన శరీరం మనసు కూడా ప్రశాంతంగా మారుతుందన్నారు. ప్రతిరోజూ కనీసం కొంతసేపు అయినా యోగా చేయడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చున్నారు. యోగా ప్రతి ఒక్కరి జీవనశైలిలో భాగం కావాలని విద్యార్థులను కోరారు.యోగా మన శరీరాన్ని మరియు మనసును ఆరోగ్యంగా ఉంచడంలో సహాయ పడుతుందన్నారు. నిత్య యోగా అభ్యాసం ద్వారా వ్యాధులు తగ్గుముఖం పడుతాయి. నిత్యం తీవ్ర ఒత్తిడికి గురికావడం, ప్రమాదకర పరిస్థితులను ఎదుర్కోవడం, గంటలపాటు పని చేయడం వంటి కారణాల వల్ల ప్రజలు శారీరక మరియు మానసిక ఆరోగ్యం దెబ్బతింటుందని తెలియజేశారు. యోగ అనేది ఒక గొప్ప ఉపసమనం, ఆరోగ్య సాధనంగా భావించ వచ్చున్నారు. యోగ లోని ఆసనాలు, శ్వాస, వ్యాయామాలు ధ్యానం ద్వారా శరీరం మరియు మనస్సు ప్రశాంతంగా మారుతుందని సూచించారు. యోగా చేయడం వలన ఒత్తిడిని తగ్గించడం, శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, పని సామర్థ్యాన్ని పెంచడం లో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. నిత్య జీవితంలో యోగా సాధన చేసుకుంటూ వెళితే సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు దుష్యంత రెడ్డి, వేంకటేశ్వర్లు, మీరయ్య, ఏడుకొండలు, రమణ, కుమార్, మునెమ్మ, శ్రీను, మనోహర్ లు పాల్గొన్నారు..

# సీఎం సొంత నియోజకవర్గం లో క్వారీల అక్రమ రవాణా







## టిడిపి నాయకుల అండతోనే కర్ణాటక కు తరలింపు

శాంతిపురం స్వర్ణసాగరం న్యూస్

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో శాంతిపురం మండలంలోని 121 పెద్దూరు పంచాయతీ జేబీ కొత్తూరు గ్రామ సరిహద్దుల్లో ప్రభుత్వ భూమి ఉంది ఆ భూమి పక్కన మునిరాజు సన్నాఫ్ మునియప్ప ఆయన భూమి కూడా ఉంది కొందరు టిడిపి నాయకుల వెనక ఉండి కర్ణాటక రాష్ట్రం అయినా ఆనంద్ నీలగిరిపల్లి బాబు కామసముద్రం వారిచే అక్రమంగా చెట్లను నరికేసి గుట్టలను పగలకొట్టి లారీల ద్వారా అక్రమంగా రవాణా చేస్తున్నారు దీన్ని గమనించిన ఓ రైతు మునిరాజు సన్నాఫ్ మునెప్ప అడ్డుపడితన పొలంలో చెట్లను నరకొద్దని బండలను పగలకొట్టొద్దని అడ్డుపడడంతో కొందరు టిడిపి నాయకులు అతన్ని భయపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు తను ఓ రైతు ఓ ట్రాక్టర్ ఉందని ఆ ట్రాక్టర్ ద్వారా వ్యవసాయం మాండ్లువ్యాపారం చేసుకుం టానని తెలిసి కొందరు టిడిపి నాయకులు నువ్వు ట్రాక్టర్ ఎలా తోలుతావో వ్యాపారం ఎలా చేస్తావో మేము చూస్తామంటూ బెదిరిస్తున్నారని చెప్పారు దీనిపై అధికారులు వెంటనే స్పందించి తన భూమిలోనే చెట్లను నరక వేయకుండా బండలను పగలగొట్టకుండా అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని ఆ రైతు అధికారులని ప్రభుత్వాన్ని ప్రార్థిస్తున్నాడు

# లీలాల్ లిటిల్ స్కూల్ యాజమాన్యం హక్కు తనకు ఉంది..?

## విశ్రాంత ఉపాధ్యాయుడు బి రాజేంద్రనాయుడు



శ్రీరంగరాజపురం: స్వర్ణసాగరం: (జూన్ 21)

మండలంలోని పుల్లూరు క్రాస్ రోడ్డు, చిత్తూరు పుత్తూరు జాతీయ రహదారి పక్కనే ఉన్న లీలా లిటిల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ తనకు వాటా ఉందని, తన వాటా విషయంలో ప్రస్తుత యాజమాన్య దారుడు డాక్టర్ సోమశేఖర్ నాయుడు తనను మోసపూరితంగా నమ్మకద్రోహం చేశాడని, బి రాజేంద్రనాయుడు ఆరోపణలు చేశారు. శనివారం మండలంలోని స్థానిక విలేకరులతో ఆయన పాఠశాల విషయంపై వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా రాజేంద్ర నాయుడు మాట్లాడుతూ గతంలో పాఠశాల హక్కు పై తన భార్య పేరిట బి కే టి భూమిగా హక్కు కలిగి ఉన్నామన్నారు. నాకు హక్కు ఉన్నది కాబట్టే... పాఠశాల ఆవరణలోకి వెళ్లి వివరాలు అడిగి తెలుసుకున్నారని తెలిపారు. అంతేకానీ నేను ఎవరికి ఎటువంటి ఆటకు కలిగించలేదని స్పష్టీకరించారు. తన వాటా పై హైకోర్టు ద్వారా.. లీగల్ గా వెళ్లి హక్కులు దక్కించుకుంటానని సూచించారు.

# అటాహాసంగా యోగాంధ్ర డే కేవిబిపురం మోడల్ స్కూల్ ప్రాణంగంలో



స్వర్ణ సాగరం కె విబిపురం:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు కేవీబి పురం మండలం మోడల్ స్కూల్ వద్ద యోగ డే సందర్భంగా యోగ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ కేవీబీపురం మండల అధ్యక్షులు వి థామస్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రామాంజులు నాయుడు తిరుపతి పార్లమెంటు రైతు అధ్యక్షులు కనపర్తి గోపీనాథ్ రెడ్డి జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కొమ్మ సతీష్ మండల కార్యదర్శి లు వెట్టి విజయ్, పాపయ్య, రాజేష్ తది తర నాయకులతో పాటు యం పీ డీ ఓ మాలతి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సౌజన్య యం ఈ ఓ రవి డిప్యూటీ యం పీ డీ ఓ తరుణాక్షా రెడ్డి రాధారాణి డాక్టర్ రామ్ నాయక్ భాస్కరరావు మోడల్ స్కూల్ కాలేజ్ కమిటీ చైర్మన్ అవసరం సురేష్ రెడ్డి బిజెపి అధ్యక్షులు బాబు బీసీ సెల్ అధ్యక్షులు రామచంద్రయ్య సుదా నాగరాజు రెడ్డి ముని క్రిష్ణయ్య దాము మోడల్ స్కూల్ ఉపాధ్యాయని ఉపాధ్యాయులు మండల అధికారులు కస్తూరిబాయ్ గాంధీ పాఠశాల ఉపాధ్యాయిని లు పీ ఈ టీ లు పాల్గొనని విజయవంతం చేశారు.

# పాత్రికేయులకు శివమూర్తి ఆదర్శనీయం - పీఠాధిపతి జుబేర్ హయాత్ ఖాదరీ

## ఏపీఎంఫ్ జిల్లా అధ్యక్షుడు శివమూర్తి ని సన్మానించిన పీఠాధిపతి జుబేర్ హయాత్ ఖాదరీ

రేణిగుంట స్వర్ణ సాగరం జూన్ 21





గౌసియా ఆశ్రమం మిరియాల బాబా దర్గా నందు గౌసియా ఆశ్రమ పీఠాధిపతి, ఆం ప్ర రాష్ట్ర మషాయక్ అసోసియేషన్ తిరుపతి జిల్లా అధ్యక్షుడు ఖ్వాజా జుబేర్ హయాత్ ఖాదరీ నూతనంగా ఎన్నికైన ఏపీఎంఫ్ జిల్లా అధ్యక్షుడు, సీనియర్ పాత్రికేయుడు శివమూర్తి కి ఆశ్రమం నందు దుశ్శాలువా పూలమాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. పీఠాధిపతి ఖ్వాజా జుబేర్ హయాత్ ఖాదరీ మాట్లాడుతూ ఏపీఎంఎఫ్ నూతన తిరుపతి జిల్లా అధ్యక్షుడు గా ఎన్నికైన శివమూర్తిని ముందుగా అభినందించి, పత్రికా రంగంలో తనకంటూ చెరగని ముద్ర వేసుకొని నేడు తన తోటి పాత్రికేయుల హక్కుల కోసం ముందడుగు వేసి జిల్లా అధ్యక్షుడుగా బాధ్యత స్వీకరించి మరింత భారాన్ని మోయుటకు సంసిద్ధమై, ఆ పై తన సేవలు జిల్లాలకే పరిమితం కాకుండా రాష్ట్ర స్థాయిలోని పాత్రికేయ మిత్రులకు తన విశిష్ట సేవలు అందించాలని ఆ సర్వేశ్వరుడైన అల్లాహ్ రబ్బుల్ ఇజ్జత్ కి మిరియాల బాబా సమక్షంలో వేడుకున్నారు. శివమూర్తి కుటుంబం మరియు వృత్తి ఎదుగుదల కి దీవించారు. ఏపీఎంఎఫ్ తిరుపతి జిల్లా అధ్యక్షుడు శివమూర్తి మాట్లాడుతూ మిరియాల బాబా దర్గా తో తన బాల్యం నుండి అనుబంధం ఉందని, తనకు దర్గా లో గౌరవ సత్కారం చేసిన పీఠాధిపతి, ఆశ్రమ ట్రస్టీలు మరియు ఆశ్రమ శిష్య బృందానికి పత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆశ్రమ అభివృద్ధి కి తన వంతు కృషి చేస్తానని పీఠాధిపతి కి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆం.ప్ర మషాయక్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రెహమాన్ షరీఫ్, బీజేపీ మైనారిటీ తిరుపతి జిల్లా అధ్యక్షులు మరియు ఆం.ప్ర మషాయక్ అసోసియేషన్ తిరుపతి జిల్లా కార్యదర్శి ఏ1 క్యాటరింగ్ మస్తాన్, ఆం.ప్ర మషాయక్ అసోసియేషన్ రేణిగుంట మండల అధ్యక్షుడు రైటర్ మహబూబ్ బాషా, తిరుపతి ఫ్యాన్సీ షాప్ జాఫర్, బాలాజీ, రేహమత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ వి గ్రూప్ విద్యా సంస్థల ఆవరణలో ఘనంగా 11వ ప్రపంచ యోగా దినోత్సవం






కోవూరు, స్వర్ణ సాగరం, జూన్ 21:

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో "యోగాంధ్ర – 2025" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ (NSS) మరియు ఎన్సిసి (NCC) యూనిట్లు ఈశా ఫౌండేషన్ సభ్యుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని సంయుక్తంగా చేపట్టాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. శ్రీనివాస కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, మరియు ఎన్ఎస్ఎస్, ఎన్సిసి వాలంటీర్లు ఉత్సాహంగా వివిధ యోగాసనాలను ప్రదర్శించారు. కార్యక్రమానికి అతిథులుగా విచ్చేసిన ఈశా ఫౌండేషన్ సభ్యులు మరియు కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, యోగాసనాలు వేయడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యంతో పాటు విద్యపై శ్రద్ధ పెరుగుతుందని విద్యార్థులకు సూచించారు.యోగాతో సంపూర్ణ ఆరోగ్యం, విద్యపై ఏకాగ్రత – డాక్టర్ పి. గుణశేఖర్ఎస్ వి గ్రూప్ చైర్మన్ డాక్టర్ పి. గుణశేఖర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, యోగాను నిరంతరం సాధన చేయడం వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చని, అంతేకాకుండా విద్యపై ఏకాగ్రత కుదురుతుందని తెలిపారు.కార్యక్రమంలో భాగంగా ఆన్లైన్ క్విజ్ పోటీలు నిర్వహించారు. విజేతలకు ఈ–సర్టిఫికెట్లు అందజేశామని ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ పి. రవికుమార్ మరియు ఏపీవో ఫణి కుమార్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. జయ లక్ష్మీ, ఎన్సిసి కేర్ టేకర్ ఆఫీసర్ సిహెచ్. సతీష్, కళాశాల ఏవో. కే. గిరీష్ కుమార్, ఫిజికల్ డైరెక్టర్లు కే. బాలు, విభాగాధిపతులు మరియు ఇతర అధ్యాపకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమం

స్వర్ణ సాగరం బైరెడ్డిపల్లి జూన్ 21:-







చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా బైరెడ్డిపల్లి హై స్కూల్ నందు డాక్టర్ విజయ చందర్ యోగా గురించి అవగాహన కల్పిస్తూకల్పిచిత్తవృత్తులను నిరోధించడమే యోగమని చెబుతూ యోగ అనే పదానికి అర్థం ఐక్యత అన్నారు. యోగ చేయుట వలన మానసిక ప్రశాంతత, శారీరక ధారుడ్యం, కలిగి జీవన ప్రమాణం పెంచుకోవచ్చు అన్నారు సావిత్రి హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మాట్లాడుతూ యోగ చేయుట వలన శరీర అవయవాలకు మెదడుకు రక్తప్రసరణ మెరుగుపడి శారీరక, మానసిక జబ్బులను అధిగమిం చవచ్చునని అన్నారు ప్రణాయామం ద్వారా శ్వాసకోసాలు శుభ్రపడి రక్త శుద్ధి చక్కగా జరుగుతుంది గుండె పనితీరు మెరుగుపడుతుంది జ్ఞాపకశక్తి ఏకాగ్రత ప్రశాంతత చేకూరుతుంది అని తెలిపారు యోగా, ధ్యానం చేయించారు ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు టీచర్లు వైద్య ఆరోగ్య సిబ్బంది హాస్టల్ వార్డెన్సు పాల్గొన్నారు.

# గండవరం జెడ్పీ హైస్కూల్లో యోగాంధ్ర సూపర్ సక్సెస్...






## విజయవంతం చేసిన హెచ్ఎం బైన లక్ష్మీకాంతం

## ఉత్తమ శిక్షణ ఇచ్చిన ఆర్జీకేటీ బీటెక్ ఎన్ఎస్ఎస్ విద్యార్థిని ఏ. స్నేహ

కోవూరు, స్వర్ణ సాగరం,జూన్21 :

కొడవలూరు మండల పరిధిలోని గండవరం జెడ్పీ హైస్కూల్లో శనివారం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిగా గండవరం సర్పంచ్ రాజీకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా యోగా ప్రాముఖ్యత గురించి సర్పంచ్ తెలియజేశారు. యోగా దినోత్సవం సందర్భంగా భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ యోగాంధ్ర కార్యక్రమాన్ని మూడు రోజుల పాటు ఆర్జీకేటీ బీటెక్ ఎన్ఎన్ఎస్ విద్యార్థిని ఏ. స్నేహ నిర్వహించారు. విద్యార్థులకు మూడు రోజుల పాటు యోగాను నేర్పించారు. యోగా చేయడం వల్ల కలిగే ప్రయోజనాలు,అవశ్యకతను తెలియజేశారు. అలాగే ప్రధానోప్యాధాయుడు బీ. లక్ష్మికాంత్ మాట్లాడుతూ యోగాంధ్ర ఈ రోజు ప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. మన ప్రధానమంత్రి యోడి విశాఖపట్నం యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారని తెలియజేశారు. అలాగే విద్యార్థులకు యోగా మెలుకులు నేర్పించారు. యోగా శరీరానికి శక్తి, మనసుకు నిశ్బబ్దం, ఆత్మకు ఆనందం యోగా ద్వారానే సాధ్యం అని యోగా ద్వారా మనస్సుకు శాంతి, శరీరానికి ఆరోగ్యం, జీవితం స్ఫూర్తిదాయకంగా మారుతుదన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటి చైర్మన్ తోటా శిరిసా, వైస్ చైర్మన్ పి. నాగమణి, ఆయూస్ మెడికల్ ఆఫీసర్ గీతా, సచివాలయం సిబ్బంది, ఉపాధ్యాయులు నాగభూషణం, శామ్, పవన్, కృష్ణయ్య, ప్రసాద్, కవిత, రాంజానమ్మ, సుజాత, మాధవి, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మెగా ఈవెంట్గా యోగా దినోత్సవాణ్ణి నిర్వహించిన తపస్యా స్కూల్

రేణిగుంట స్వర్ణ సాగరం జూన్ 21



అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకని పట్టణంలోని తపస్య పాఠశాల యాజమాన్య 500 మందికి పైగా విద్యార్థులు, 60 మందికి పైగా ఉపాధ్యాయులతో రేణిగుంటలో మునుపెన్నడు లేని విధంగా ఒక మెగా ఈవెంట్గా యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాల అధినేత శ్రీ విక్రమ్ షాలి, విద్యార్థులూ, వారి తల్లిదండ్రులూ ప్రతి ఒక్కరూ యోగా పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు. అనే విధంగా డైరక్టర్ శ్రీమతి. కె. అనూష మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆసనాలు, శ్వాస వ్యాయామాలు, ధ్యానం అలవర్చుకోవాలి. అవి శారీరక, మానసిక ఆరోగ్యం పెంపొందడానికి ఎంతగానో దోహదం చేస్తాయని వివరించారు. అంతేకాకుండా విద్యార్థులు యోగా ను దినచర్యలు బాగంగా చూడాలని చూచించారు. ఈ కార్యక్రమం ఇంత చక్కగా నిర్వహించడంలో కీలక భూమిక పోషించిన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను కొనియాడారు.

# కెనమాకునపల్లి గ్రామంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



శాంతిపురం స్వర్ణసాగరం న్యూస్

శాంతిపురం మండలంలోని కెనమాకులపల్లి పంచాయతీ కెనమాకులపల్లి గ్రామంలో పంచాయతీ సెక్రెటరీ అశ్విత్ నారాయణ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు పంచాయతీ సెక్రెటరీ అశ్వత్ నారాయణ మాట్లాడుతూ యోగా చేయడం వలన కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరిస్తూ యోగా చేయడం వలన రక్తపోటు రాదని శారీరక ఒత్తులను దూరం చేస్తుందని నరాలు బాగా పనిచేస్తుందని మనిషి ఆరోగ్యంగా ఉంటాడని కాదని ప్రతి మనిషి ప్రతిరోజు ఒక గం ట సేపు యోగ చేస్తే ఆ మనిషి ఎంతో ఆరోగ్యంగా ఉంటాడని ప్రతి ఒక్కరూ యోగ చేయాలని కోరారు

# సామాజిక ఆరోగ్య కేంద్రం లో 11 వ అంతర్జాతీయ దినోత్సవం

బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.జూన్ 21



చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల కేంద్రం లోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రధాన వైద్యాధికారిని డాక్టర్ శిరీష అధ్యక్షతన 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి యోగాసనాలు చేశారు. అనంతరం డాక్టర్ శిరీష మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవిత విధానంలో యోగ భాగం కావాలని తెలియజేశారు యోగాసనాల వలన అనేక మానసిక శారీరక రుగ్మతలను దూరం చేసుకోవచ్చని మనిషి ప్రతి దిన జీవితంలో యోగాని అనుసరించాలని తెలిపారు యోగవలన శరీర దారుఢ్యాన్ని పొందవచ్చు అని తెలిపారు యోగా అనేది మన భారత సంస్కృతిలో ఒక భాగమని తెలియజేశారు సామాజిక ఆరోగ్య కేంద్రంలోని సిబ్బంది చేత యోగాసనాలు, ధ్యానం వంటి కార్యక్రమాలు సిబ్బందిచే చేయించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వరూప్, డాక్టర్ షాలిని, హెడ్ నర్స్, సుమతి బాయ్, కవిత, పుష్ప, తదితరులు పాల్గొన్నారు.

మా కలం - సామాన్యుడి బలం

RNI No : APTEL/2020/1906

జాతీయ తెలుగు దినపత్రిక



# ఆసక్తిరంగా "స:కుటుంబానాం" టీజర్

ఈ మధ్యకాలంలో కంటెంట్ ఉన్న సినిమాలు ఏ రేంజ్ లో ప్రేక్షకులని ఆకట్టుకుంటున్నాయో చెప్పాల్సిన అవసరం లేదు. ఈ సినిమా కూడా అలాంటి కోవలోకే వెళ్తుంది అని చెప్పచ్చు. ఫ్యామిలీ మ్యాన్ అనిపించుకుంటున్న కథానాయకుడు ఫ్యామిలీనీ హేట్ చేస్తూ కనిపించిన ఈ టీజర్ తో కథ తాలూకు కొత్తదనం చెప్పకనే చెప్పారు దర్శక రచయిత ఉదయ్ శర్మ. మణిశర్మ సంగీతం అందించిన ఈ సరికొత్త కుటుంబ కథా చిత్రంలో రాజేంద్రప్రసాద్, రామ్ కిరణ్, మేఘా ఆకాష్, బ్రహ్మానందం, సత్య, గిరి, భద్రం ముఖ్య తారాగణంగా.. ప్రేక్షకులని అలరించబోతున్నారు. ఈ చిత్ర టీజర్ విషయానికి వస్తే ఒక పక్క నుండి అర్జున్ రెడ్డి లాంటి వైబ్స్ కనిపిస్తూనే మరోపక్క కుటుంబ సమేతంగా చూసే చిత్రం అని అర్థమవుతుంది. టీజర్ లోని ప్రతి డైలాగ్, విజువల్ ఎంతో అద్భుతంగా ఉన్నాయి. అలాగే సత్య, బ్రహ్మానందం గారి హాస్యం చిత్రంలో బాగా పండుతుందని అనిపిస్తుంది. మేఘా ఆకాష్ మంచి క్యారెక్టర్ ప్లే చేసినట్లు అర్థమవుతుంది. రామ్ కిరణ్ ఈ చిత్రం ద్వారా ఇండస్ట్రీలో ఒక మార్క్ సృష్టిస్తారు నడిపించేలా తన ప్రెసెన్స్ %ఽ% పర్ఫార్మెన్స్ కనిపిస్తుంది. కుటుంబం విషయాలలో హీరో ఉద్దేశం అందరిలా సహజంగా ప్రేమగా కాకుండా కాస్త కొత్తగా ఉంటుందని ఈ చిత్ర టీజర్ అనిపిస్తుంది. టీజర్ లోని సంగీతం చాలా బాగుంది.



# కన్నప్పకు దారి దొరికేసింది

ఇంకో వారం రోజుల్లో విడుదల కాబోతున్న కన్నప్ప మంచు విష్ణుకి చాలా ప్రెస్టీజియస్ మూవీ. ప్రమోషన్ల పరంగా తన శక్తివంచన లేకుండా కష్టపడిన వైనం మీడియాలో కనిపిస్తోంది. దుబాయ్ కెళ్ళి మరీ ఈవెంట్ చేయడం ఎంత కమిట్ మెంట్ ఉందో తేటతెల్లం చేస్తోంది. హైదరాబాద్ లో జరగబోయే ప్రీ రిలీజ్ ఈవెంట్ తో దీన్ని పతాక స్థాయికి తీసుకెళ్లే ప్లాన్ లో ఉన్న విష్ణు దానికి ప్రభాస్ ని గెస్టుగా తీసుకొచ్చే ప్రయత్నాల్లో ఉన్నాడు. ఎంతవరకు సఫలీకృతమవుతాడో వేడుక జరిగే రోజే తెలియనుంది. అయితే ఇప్పుడు టాపిక్ ఇది కాదు. కుబేరకొస్తున్న స్పందన కన్నప్పకు కొత్త ఉత్సహాన్ని ఇచ్చేలా ఉంది.ఎందుకంటే గత కొన్ని వారాలుగా థియేటర్ల దగ్గర వాతావరణం చూసి బయ్యర్లు, నిర్మాతలు టెన్షన్ పడ్డారు. ప్రేక్షకులు సినిమాలు చూసే మూడ్ లో లేరని, ఇప్పట్లో మార్పు వచ్చేలా లేదని ఏవేవో విశ్లేషణలు చేసుకున్నారు. కొందరు ఏకంగా రివ్యూలే దెబ్బ కొడుతున్నాయని స్టేట్ మెంట్ ఇచ్చారు. అవన్నీ తప్పని కుబేర నిరూపించింది. రెగ్యులర్ మాస్ సినిమా కాకపోయినా జనం ఆదరిస్తున్న తీరు కళ్ళముందు కనిపిస్తోంది. ఏపీలోని ప్రధాన కేంద్రాల్లో 75 రూపాయల హైక్ ఇచ్చినా హౌస్ ఫుల్స్ పడటమే దానికి నిదర్శనం. పాజిటివ్ టాక్ వస్తే చాలు జనాలు మధ్యాన్నం షోల నుంచే పెరగడం ప్రారంభమవుతుందని ప్రూవ్ చేసింది. జూన్ 27న కన్నప్పకు కావాల్సింది ఇలాంటి టాకే. ప్రభాస్ ఇమేజ్ ఓపెనింగ్స్ తీసుకొచ్చినా తర్వాత లాంగ్ రన్ లో నిలబెట్టాల్సింది మాత్రం మంచు విష్ణునే. అది తెలిసే తన వంతుగా ఆడియన్స్ లోకి ఎక్కువ తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నాడు.

# రావిపూడి స్పీడుని పాఠంగా చదవాల్సిందే



మెగా 157ని దర్శకుడు అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న తీరు చూసి ఇండస్ట్రీ వర్గాలు ఆశ్చర్యపోతున్నాయి. ఇప్పటికే రెండు షెడ్యూల్స్ పూర్తి చేసి మూడో దానికి రంగం సిద్ధం చేస్తున్న ఈ మెట్రో స్పీడ్ డైరెక్టర్ అనుకున్న దానికన్నా చాలా ముందుగా గుమ్మడికాయ కొట్టేలా ఉన్నాడు. ఇటీవలే చిరంజీవి, నయనతార, క్యాథరిన్ త్రెస్సా, బుల్లిరాజు తదితరుల మీద కొన్ని ముఖ్యమైన సన్నివేశాలు పూర్తి చేసిన రావిపూడి అసలైన భాగం కోసం రంగం సిద్ధం చేస్తున్నాడు. చిరు, వెంకటేష్ కాంబోలో వచ్చే సీన్లు, ఎపిసోడ్లకు వచ్చే నెల నుంచి శ్రీకారం చుట్టబోతున్నట్టు తెలిసింది. డేట్లు ఫైనలయ్యాయి కానీ బయటికి రాలేదు.అతను తీసేవి కామెడీ కమర్షియల్ ఎంటర్ టైనర్లే కావొచ్చు. కానీ క్వాలిటీ తగ్గకుండా, వేగం మిస్ కాకుండా మైంటైన్ చేస్తున్న స్థిరత్వం ఖచ్చితంగా ఒక పాఠం లాంటిది. ప్యాన్ ఇండియా ట్రాప్ లో పడి సంవత్సరాల తరబడి విలువైన కాలాన్ని వృథా చేస్తున్న కొత్త దర్శకులు తన నుంచి నేర్చుకోవాల్సింది చాలా ఉంది. 2023లో ఒక చిన్న సినిమాతో తొంభై కోట్ల గ్రాసర్ ఖాతాలో వేసుకున్న డెబ్యూ డైరెక్టర్ ఇప్పటిదాకా ఇంకో మూవీ మొదలుపెట్టలేదు. హిందీ రీమేక్ అంటూ టైం వేస్ట్ చేసుకున్నాడు. అంతకు ముందు కరోనా టైంలో జాతీయ అవార్డు సాధించిన కల్ట్ మూవీ తీసిన ఇంకో కుర్ర దర్శకుడు పద్దెనిమిది నెలల తర్వాత మెగా ఫోన్ పట్టుకున్నాడు. ఇంత గ్యాప్ లో చాలా సినిమాల్లో నటుడిగా కనిపించాడు తప్ప డైరెక్టర్ గా ఎలాంటి దూకుడు చూపించలేదు. మొన్నటి ఏడాది ఎమోషనల్ మూవీతో సూపర్ హిట్ కొట్టిన మరో సెన్సిటివ్ దర్శకుడు వేరే టయర్ 1 స్టార్ కోసం రెండేళ్లు ఎదురు చూసి తిరిగి తన డెబ్యూ హీరో దగ్గరికే చేరుకున్నాడు. ఇలా చెప్పుకుంటూ పోతే ఈ లిస్టుకు అంతం ఉండదు. అందుకే అనిల్ రావిపూడి టాలీవుడ్ లీగ్ లో చాలా స్పెషల్ గా నిలుస్తున్నాడు.

# నా కూతురి జోలికి వస్తే అస్సలు ఊరుకోను..

## కారుతో తొక్కించేస్తానంటూ కాజోల్ వార్నింగ్

అలనాటి అందాల ముద్దుగుమ్మ కాజోల్ గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. ఎన్నో సినిమాలలో, కమర్షియల్ యాడ్స్ లో నటించి ఎంతో పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంది. ఈమెకు బాలీవుడ్ తో పాటు టాలీవుడ్ లో కూడా విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. ఈ మధ్య కాజోల్ ఎక్కువగా వార్తలలో నిలుస్తుంది. ప్రపంచంలోనే అత్యంత విస్తీర్ణం కలిగిన ఫిల్మ్ స్టూడియోగా గిన్నిస్ బుక్ అవార్డును అందుకున్న రామోజీ ఫిల్మ్ స్టూడియో లో తనకు నెగిటివ్ వైబ్స్ వచ్చాయని, అక్కడ దెయ్యాలు ఉన్నాయన్నట్లు రీసెంట్ గా చెప్పుకొచ్చింది. కొన్ని ప్రదేశాలు చాలా భయపెడతాయి, వెంటనే ఆ ప్రదేశం నుంచి బయటకు వచ్చేసి ఆ తరువాత ఎప్పుడు అక్కడకు వెళ్లాలనిపించదు. అందులో ఒకటి హైదరాబాద్ లో ఉన్న రామోజీ ఫిల్మ్ స్టూడియో అని కాజోల్ కామెంట్ చేసింది. దీనిపై నెట్టింట పలు రకాల కామెంట్స్ చేశారు. ఇక ఇదిలా ఉంటే తన కూతురిని ట్రోల్స్ చేసే వారికి తాజాగా సీరియస్ వార్నింగ్ ఇచ్చింది కాజోల్. నా కూతుర్ని విమర్శించే వాళ్ళు ఎవరూ కూడా నా కారు ముందుకు రావద్దు. ఒకవేళ వచ్చారే అనుకోండి.. నా కారుతో మిమ్మల్ని ఢీ కొట్టి మీ శరీరంపై నుండి నా కారుని పోనిస్తాను. సోషల్ మీడియాలో వెయ్యి మెసేజ్‌లు వస్తే అందులో 999 కామెంట్స్ తను అందంగా ఉంది, అమేజింగ్, ఇలాంటి కామెంట్స్ ఉంటాయి. కాని ఏదో ఒక్క కామెంట్ మాత్రం బ్యాడ్‌గా ఉంటుంది. అలా చెత్త వాగుడు వాగేవారు ఎందుకున్నారో అర్థం కాదు. అయినా నేను మంచి గురించే ఎక్కువగా పట్టించుకుంటాను.చెడుని లెక్క చేయను అని ఘాటు కామెంట్స్ చేసింది. కాగా, కాజోల్ బాలీవుడ్ నటుడు అజయ్ దేవ్‌గణ్ ని 1999 లో పెళ్లి చేసుకున్నారు. 2003లో వీరికి కూతురు నైసా జన్మించింది. 2010లో కుమారుడు యుగ్ పుట్టాడు. ప్రస్తుతం తన ఫ్యామిలీకి సమయం కేటాయిస్తూనే అడపాదడపా సినిమాలలో నటిస్తూ అలరిస్తుంది.

